

Regd No. M. 1118

సంపుటం 49 సంచిక

ఆంధ్రపత్రిక

301697

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

కవిరాజ్ ఎన్.ఎన్.సేన్ వారి
సిద్ధమకరధ్వజ
శరీరములోని ఆకలిని అణగద్రొక్కి మందగింపు, అవయవములపై ఉత్సాహాన్ని కలిగించును.
కవిరాజ్ ఎన్.ఎన్.సేన్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్.
18/1, 19 లోయర్ చిత్పూర్ రోడ్, కలకత్తా-1.

బుధవారం 16-1-1963 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

కొలంబోప్రతిపాదనలలో మార్పులపరిశీలనకుతీరిగిఆరురాజ్యాలసభ

ఢిల్లీ వెకింగ్ సూచనల దృష్ట్యా అవసరమని ఘనా ఐక్యఆరబ్ ప్రతినిధుల సూచన: సిరిమావో సమ్మతి

ప్రతిపక్షాలతో చర్చించినతర్వాతే ప్రతిపాదనలు పార్లమెంటుకు సమర్పణ: నెహ్రూ హామీ

కొలంబో, జనవరి 15:

కొలంబో సభ ప్రతిపాదనలపై భారత్, చైనా ప్రభుత్వాలు చేసిన కొత్త ప్రతిపాదనలనుగూర్చి ఆలోచించడానికి, వాటిదృష్ట్యా చైనా-భారత్ సరిహద్దు వివాద పరిష్కారానికి మార్గాన్ని అన్వేషించడానికి తిరిగి ఇంకో కొలంబో సమావేశం జరగాలని ఆరబ్ రిపబ్లిక్, ఘనాలు సూచించాయని. అందుకు సింహళ ప్రధానమంత్రి శ్రీమతి బండారనాయకే అంగీకరించారని "సిలన్ అబ్జర్వర్" స్థానిక పత్రిక ప్రకటించింది.

ఈ సమావేశంలో కూడా మొదటి కొలంబో సభలో పాల్గొన్న ఆరు రాజ్యాలే పాల్గొనాలని కూడా పై రెండు రాజ్యాలు కోరినట్లు తెలుస్తున్నది.

శ్రీమతి బండారనాయకేకు ఘనా, ఆరబ్ రిపబ్లిక్‌ల మార్పు ఢిల్లీలో అందజేయబడినట్లు గూడా ఈ పత్రిక వ్రాస్తున్నది.

ఈసారి ఆరురాజ్యాల సమావేశంజరిగితే, అది కొలంబోలో గాక, కెయిరోలోగాని, అక్రలోగాని జరుగుతుందని అభిజ్ఞులు భావిస్తున్నట్లు ఈ పత్రిక వ్రాస్తున్నది.

ఈలోగా శ్రీమతి బండారనాయకే సింహళానికి బయలుదేరి పోతున్నారు. నేడు ఢిల్లీలో ఆమెకు పాలం విమానాశ్రయంలో ఘనమైన వీడ్కోలు ఇవ్వబడింది. ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ స్వయంగా ఆమెను సాగనంపడానికి వచ్చారు.

సబ్రీ ఆశాభావం

ఢిల్లీ సమాలోచనలలో పాల్గొన్న ఆరబ్‌రిపబ్లిక్ ప్రధానమంత్రి శ్రీ అలీ సబ్రీ అప్పుడే కెయిరో చేరుకున్నారు. కెయిరోలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ భారత్‌కు తన దౌత్యంనవలమైందని పేర్కొన్నారు. 'ఇప్పుడు కొలంబో ప్రతిపాదనలను భారత ప్రభుత్వం తమ పార్లమెంటు ముందు వుంచుతుంది, ఆ పార్లమెంటు నిర్ణయాన్ని కొలంబో రాజ్యాలకు భారతప్రభుత్వం తెలియబరుస్తుంది' అన్నారు.

ఆ తర్వాత ఆరబ్ రిపబ్లిక్ మంత్రిమండలి మూడుగంటలు సమావేశమై ఢిల్లీలో జరిగిన మంతనాలపై చర్చ సాగించింది. ఈ చర్చలలో శ్రీ సబ్రీ "భారత ప్రభుత్వం చైనాతో మంతనాలకు కొలంబో ప్రతిపాదనలను ప్రాతిపదికలుగా గుర్తించటానికి కేవలం మాత్ర ప్రాయంగా ఆమోదించింది" అన్నట్లు నేడు కెయిరో రేడియో ప్రకటించింది.

భారతప్రభుత్వం ఈ ప్రతిపాదనలను పార్లమెంటు ముందు వుంచడానికి ఆమోదించడం అంటే, దానిఅర్థం ఇదేనని కూడా అయిన ఆరబ్‌రిపబ్లిక్ మంత్రిమండలికి తెలియజేసినట్లు తెలుస్తున్నది.

భారత పార్లమెంటులో చర్చ: నెహ్రూ హామీ

ఇక భారత పార్లమెంటులో ఈ ప్రతిపాదనలు చర్చకు వచ్చేముందు ప్రధానమంత్రి వివిధ పక్షాల నాయకులతోను వాటిని గురించి మాట్లాడ్డానికి అంగీకరించినట్లు ఢిల్లీనుంచి పార్లమెంటులోని ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ ప్రకాశవీర్ శాస్త్రి ఒక ప్రకటనచేశారు.

శ్రీ శాస్త్రి నిన్న ప్రధానమంత్రి నికలుసుకున్నారు. ఆ తర్వాత ఆయన ఈ ప్రకటన చేశారు.

"చైనా ప్రభుత్వం కొలంబో ప్రతిపాదనలను పూర్తిగా ఆమోదించలేదు. కాని వానిని సందిగ్ధంగా ఆమోదించింది" అని శ్రీనెహ్రూ తనకు చెప్పినట్లుగూడా శ్రీ శాస్త్రి ప్రకటించారు.

శ్రీ నెహ్రూ తనతో ఇంకా ఇట్లా అన్నట్లు గూడా శ్రీశాస్త్రి తెలియజేస్తున్నారు: దేశం యొక్క గౌరవ ప్రతిష్ఠలకు భంగం వాటిల్లే విధంగా ఎటువంటి నిర్ణయమూ జరగదు' పై మైనా దేశం అప్రమత్తంగా వుండకతప్పదు, మన ప్రయత్నాలు సడలడానికి వీల్లేదు"

కొలంబో ప్రతిపాదనలపై శ్రీమతి సిరిమావో ప్రభృతులు ప్రధాని నెహ్రూతో చర్చలు జరుపుతున్నప్పటి దృశ్యం. దేశీయ వ్యవహారాల మంత్రి శ్రీ లాల్ బహదూర్ ప్రధాని పక్కనే ఆసీనులైవున్నారు.

కేవలం అణ్వస్త్రాలకు 1500 కోట్ల డాలర్లు

వాషింగ్టన్, జనవరి 15: అమెరికా ఈ యేడాది కేవలం అణ్వస్త్రాలకు 1500 కోట్ల పై చిలుకు డాలర్లు వినియోగించబోతున్నది. ఇదిగాక ఇతర రక్షణ వ్యయం ఇంకా ఎంతో వుంటుంది. ఈ వ్యయాన్ని ఈ యేడాది కూడా ఎక్కువ చేస్తున్నట్లు అధ్యక్షుడు కెనెడీ నిన్న పార్లమెంటుకు తెలియజేశారు.

తవాంగ్ నుంచి చైనా సైన్యాల ఉపసంహారం

భారత్‌పై చైనా ఆరోపణలు: టిబెట్టుపై దాడిచేస్తున్నట్లు ఢిల్లీకి అధిక్షేపణ

పెకింగ్, జనవరి 15: నీఫాలో తవాంగ్ పట్టణంనుంచి చైనా సైన్యాలు ఉపసంహారింపబడినట్లు నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది.

కాని ఈ రకం ప్రకటనలు చైనామంచి కొన్ని వెదిరింపులలో, కొన్ని ఆరోపణలలో నమోజరుగుతున్నాయి. తమసైన్యాలు వెనక్కు వస్తుంటే భారతసైన్యాలు, ఆ సైన్యాలను ఏమాచేస్తున్నట్లు పీపుల్సు డెయిలీలో పెకింగ్ కొన్ని ఆరోపణలుచేసింది. చైనా ప్రభుత్వం దాదాపాన్ని భారతదేశం గ్రహించలేక పోతున్నదని గ్రహించి మంతనాలకు రాలేకపోతున్నదని పీపుల్స్‌డెయిలీ ఒకవ్యాఖ్యానాన్ని ప్రకటించింది.

దీనికితోడు నవచైనా వార్తాసంస్థే మరికొన్ని అసంబద్ధ వార్తలను ప్రచారంలోకి తెస్తున్నది. చైనా-భారత్ సరిహద్దుల పొడుగునా భారత ప్రభుత్వం సైనిక కేంద్రాలను వెంకొల్పిందని, జేంలో యుద్ధం కోసం పెద్దన్నాళ్లు చేస్తున్నదని ఈవార్తా సంస్థ ఆరోపిస్తున్నది.

అంతేగాని, ఈ సైనిక కేంద్రాలు ఎప్పుడు వెలకొల్పబడినవో మాత్రం ఈ వార్తాసంస్థ చెప్పడం లేదు. వాపాం వహిస్తున్నది.

ఇది ఇట్లా వుండగా చైనా ప్రభుత్వం, భారత సైన్యాలు టిబెట్టుపై దాడులుజరుపుతున్నట్లు ఆరోపణచేస్తూ, ఆ దాడులను ఖండిస్తూ, జనవరి 10 గురువారం నాడు భారత్‌కు ఒక ఉత్తర్వాన్ని అందజేసింది. ఈ ఉత్తర్వాన్ని పెకింగ్ పత్రికలన్నీ మొదటి పేజీలలో ప్రకటించాయి.

సిక్కిమ్ సరిహద్దులమీదుగా భారత సైన్యాలు టిబెట్టులో ప్రవేశించగా, అందుకు ఆగస్టు 24 (1962) నాడే చైనా అధికేపణ తెలియజేసిందని, చైనా-భారత సరిహద్దు సంగ్రామం ప్రారంభం కావడానికి రెండు నెలలకు ముందే ఇది జరిగిందని ఈ ఉత్తరంలో చైనా చెబుతున్నది.

భారత సైన్యాలు దాటిన ఈ సిక్కిం సరిహద్దులు ఎప్పుడో నిర్ణయమైపోయి వున్నాయనీ, అయినా భారత సైన్యాలు ఇక్కడ ఏదో గుర్తులను ఏర్పాటు చేశాయని, అవి చైనా సరిహద్దుల్లో 3మైళ్ల దాటి నాటు కనుమవద్ద వున్నాయని గూడా ఈ ఉత్తరంలో చైనా ఆరోపిస్తున్నది.

ఈ ఉత్తరంలో ఇంకా ఇట్లా వున్నది సిక్కింలోంచి బహుసార్లు భారత సేనలు చైనా సరిహద్దులను అతిక్రమించాయి. నాటులోయ ప్రాంతంలో పొరుగు ఆటంకాలు కల్పించాయి. భారతదేశం వెంటనే ఈరకమైన పనులను ఆపివేయాలి. చైనా అధిక్షేపించినా, భారత ప్రభుత్వం అట్టపనులు చెయ్యడం లేదని చెప్పినా, ఇలాంటి పనులు సాగుతూనే వున్నాయి.

తటస్థరాజ్యాలమనోనిబ్బరంకోసం అమెరికాప్రభుత్వకృతనిశ్చయత్వం

కెనెడీ ఉద్ఘాటన: చైనా దండయాత్ర తర్వాత భారత్‌కు సహాయం చేయడంలో ఆంతర్యం

వాషింగ్టన్, జనవరి 14:

అమెరికా అధ్యక్షుడు శ్రీ కెనెడీ నేడు కాంగ్రెస్ సంయుక్త సమావేశంలో "దేశపరిస్థితి"ని గురించి ఇచ్చిన సందేశంలో చైనా-భారత్ వివాదంగురించిగూడా ప్రస్తావించారు. భారత దేశంపై చైనా జరిపిన అక్రమదాడి అభివృద్ధి చెందుతున్న తటస్థరాజ్యాలను విభ్రాంతిలో ముంచివేసిందనీ, భారత్‌కు అమెరికా వెనువెంటనే సహాయం అందించటంతో వాటికి కలిగి నిబ్బరం చేకూరిందని వారు తెల్పారు.

ప్రస్తుతం 'నీరాధి నిస్తరంగ'గానూ, 'నింగి నిర్మలం'గానూ కాలమన్నంత మాత్రాన బాధాకరం అగదనీ, స్వాతంత్ర్య పరిరక్షణను ఎప్పుడూ వెనుకాడనట్లే అమెరికా శాంతికై కృషినికూడా ఎన్నడూ విడనాడదనీ ఆయన పార్లమెంటు సమష్టి సమావేశానికి 'దేశపరిస్థితి' గురించి 'సందేశంగా' ఇచ్చిన సందేశంలో వక్కాణించారు.

ప్రపంచ వ్యవస్థా నిర్మాణం 'నిశ్చలం'గా జరిగిపోతున్నదనికూడ ఆయన అన్నారు.

శ్రీ కెనెడీ ప్రపంచ రాజ్యతంత్రాల మధ్య సమాధాన సావకాశం గురించి ఇట్లా అన్నారు: అమెరికా ప్రత్యర్థులు ఏదికావాలంటే అదికోరుకోవచ్చు, శాంతియుతమైన పోటీ కావాలంటారా, వారికి ఆహ్వానిస్తుంది. తమకిలువరించవని గ్రహించి, అసంపూర్తిగా వుండిపోయిన ప్రజాతంత్రమంకర మహాకార్యాల నిర్వహణకు మనమందరిగా వారుకూడా తమ శక్తియుక్తులను వినియోగించటానికి సంకల్పించితే, నిజంగా సమాధానానికి సావకాశం సమధికంగా వుంది. బెర్లిన్ విషయంలో స్పష్టమైన ఏర్పాటుకు రావచ్చు. అగ్నేయాసియా సీమిత పరీక్షలను చేయవచ్చు. అణ్వస్త్ర పాటన పరీక్షలను అంతం చేయవచ్చు. ఆకస్మికంగా, లేదా ప్రమాదకరమైన దాడులు జరగకుండా కొత్త అవరోధాలు ఏర్పరుచుకోవచ్చు. ఆక్రమణకు సంపూర్ణ, సార్వత్రిక నిరాయుధీకరణం కూడా సాధించవచ్చు.

స్వతంత్ర యూరప్ సుదీర్ఘ, ఉజ్వల చరిత్రలో ఒక కొత్త దశ ఆరంభం అవుతున్నదని అధ్యక్షుడు అన్నారు.

వాస్సావులో గతమాసం బ్రిటన్ ప్రధానీ, తాము చేసుకొన్న ఒప్పందం ఉత్తర అట్లాంటిక్ రాజ్యకూటమికి అణ్వస్త్ర రక్షణను సమకూర్చుతుందనీ అది విమానానికి దోహదం కాకుండా, ధైర్యానికి ఆధారం కాగలదని అంటున్నారనీ శ్రీ కెనెడీ అన్నారు. పాశ్చాత్య దేశాల భద్రత అవిభాజ్యమైనట్టిదనీ, 'సర్వతంత్ర స్వతంత్రతాలైన' రాజ్యాల మైత్రీ బంధం, ఆ విషయాన్ని విస్మరించకుండా వుంటే, అమోఘంగా నమనేస్తుందని వాస్సావు ఒప్పందం గుర్తించింది. అంతేకాదు. పాశ్చాత్య ప్రమాదానికి అణ్వస్త్ర రక్షణ ఏర్పరుచుటం ప్రస్తుతం ఆ అస్త్రాలుగల దేశాల బాధ్యత మాత్రమే కాదనీ (ముందుముందు ఫ్రాన్స్ కూడా ఆ దేశాల జాబితాలో చేరుతుంది), అణ్వస్త్ర విస్తృతివల్ల అపాయావకాశాలు అధికంకాకుండా, ఈ అస్త్రాలుగల బలాన్ని తీర్చి, దిద్ది, నిర్వహించటంలో కూటమిలోని మిగతా భాగస్వాముల పాత్రను పెంచేటందుకు మార్గాలు వెతకాలనీ కూడా ఆ ఒప్పందం గుర్తించింది. ఈ కూటమి ప్రమాదం ఎదురైనప్పుడల్లా అణ్వస్త్రాలలో ఎదుర్కోవటం లేదా మిన్నకుండటం అనే పరిస్థితిలో ఉండజాలవనీ, అందుచేత అందరూ ఒప్పుకొన్న మేరకు 'సంప్రదాయక' మైన బలాన్ని పెంచి తీరాలనీ కూడా ఈ ఒప్పందం గుర్తించింది, అని ఆయన వివరించారు.

యూరప్ ఆర్థికాభివృద్ధిని గురించి ప్రసంగిస్తూ, సమష్టి విపణి కనుక స్వప్రయోజనాల సంరక్షణ, పరులపై నిర్బంధాలు ధోరణికి దిగితే తన ప్రాతిపదిక సిద్ధాంతాలను తానే ధ్వంసం చేసుకొన్న దవుతుందని శ్రీ కెనెడీ అన్నారు.

పన్ను తగ్గింపు

అమెరికా ప్రజలకు సంబంధించినంతవరకూ అధ్యక్షుని సందేశంలో ప్రధానమైనది పన్ను తగ్గింపు క్రతిపాదన వచ్చేఖూడేండ్లలో 10 వేల మిలియన్ డాలర్లపన్ను తగ్గించబడుతుందనీ. ఈ యేడాదే (జూలై 1 నుంచీ) 6 వేల మిలియన్ డాలర్ల తగ్గింపుకు అంకురార్పణ జరుగుతుందనీ ఆయన అన్నారు.

రాబడి పన్నురేటు ప్రస్తుతం 20 నుంచి 91 శాతం వరకూ వుంటున్నదనీ, ఇది 14 నుంచి 65 శాతంవరకూ వుండేటట్లుతగ్గించబడుతుందనీ తెలిపారు.

నాస్సావు ఒప్పందం; డీగాల్ నిరసన

పారిస్, జనవరి 14: ఫ్రాన్సుకు కూడా పోలారిస్ అణ్వస్త్రాన్ని సరఫరా చేయటానికి అమెరికా 'వంసిద్ధతను వెల్లడించే నాస్సావూ ఒప్పందాన్ని ఫ్రాన్సు అధ్యక్షుడు జనరల్ డీగాల్ నేడు విరమించారు.

శ్రీయుతులు కెనెడీ, మాక్మిలన్ చేసుకొన్న ఆ ఒప్పందానికి 'ఫ్రాన్సు ఒప్పందమా పుతుంటని ఎవరైనా భావిస్తారని నేను అనుకోను.' అని శ్రీ డీగాల్ నేడు పత్రికా గోష్ఠిలో అన్నారు.

స్వీయరక్షణకు స్వంతఆయుధం కలిగి వుండాలని ఫ్రాన్సు అభిమతం. ఈ సంగతి మళ్ళీ చెబుతున్నాను. మిత్రులు అంటూ వుండటం అవసరమూ, మామూలేనవే ఫ్రాన్సు ఉద్దేశం కూడా. కాని తనరక్షణను తాను ఏర్పరుచుకొనే హక్కును అది వదులుకోదు అని జనరల్ డీగాల్ అన్నారు.

అడెనోవర్ సమ్మతి

వాస్సావూ ఒప్పందం ప్రకారం నాటో కూటమికి సమష్టి అణుశక్తి బలగాన్ని ఏర్పరుచటంలో పశ్చిమ జర్మనీ తోడ్పడుతుందని ఆ దేశపు ప్రధాని కోన్రాడ్ అడెనోవర్ లమెరికాకు తెలియజేశారు.

ఆహారాన్ని ఉత్పత్తి చేయండి
ఆహారాన్ని పొదుపు చేయండి
అందరికీ అందేలా చూడండి

సంకీర్ణ సంపదకల రసికుడు శ్రీ కాటూరి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) విజయవాడ, జనవరి 14:

ఆంధ్రులు వ్యవసాయోత్పత్తిలో యితర రాష్ట్రాలవారికి నాయకత్వం వహించారని ప్రశంసిస్తూ, ఇనుసంపదను పెంపొందించుకోవడంలో కూడా ఆంధ్రులు ముందుకు రావాలని కేంద్ర వ్యవసాయ శాఖలో మంత్రి డా॥ రామ్‌సుభాగ్ సింగ్ ఉద్బోధించారు.

కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ వారి విమర్శకులు కాంగ్రెసు నాయకత్వాన్ని విమర్శించేవారని తెల్పారు. ప్రజలు కాంగ్రెసు నాయకత్వంలో విశ్వాసం ఉంచారని దేశం ఇంతకన్నా మంచిప్రభుత్వాన్ని ఏర్పాటు చేయజాలదని వారు చెప్పారు.

వారు లక్ష్య విధానాన్ని సమర్థిస్తూ మాట్లాడారు. భారత విదేశాంగ విధానంలో శాంతియుత సహజీవనసిద్ధాంతం కొనసాగుతుందని వారు తెల్పారు.

చైనాతోయుద్ధం కొన్నిసంవత్సరాలపాటు కొనసాగవచ్చునని వారు ప్రజలను హెచ్చరించారు. భారతదేశం తనసారిశ్రామిక,ఆయుధ బలాలను ఏకకాలంలో నిర్మించుకోవాలని తెల్పారు. దేశరక్షణకు ఎక్కువ నిధులు అవసరమైనందున ప్రజలు నేడు కనబరుచుతున్న త్యాగాన్ని ఏమాత్రం సడలనీయరాదని వారు విన్నవించారు.

ఆహారోత్పత్తిని పెంచటానికి నిర్విరామంగా కృషిచేయవలసిందిగా వారు కాంగ్రెసు సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

టిబెట్ విషయంలో కేంద్రప్రభుత్వం అనుసరించిన నిధానాన్ని వారు సమర్థిస్తూ మాట్లాడారు.

రాష్ట్రీ భారత్ సేవక్‌సమాజ్ అధ్యక్షుడు జరిగిన సంఘ సేవకుల సమావేశంలో మాట్లాడుతూ వారు 'దురాక్రమణవారుని తరిమివేయటానికి ఉత్పత్తి' సాగించాలనే విషయాన్ని అందజేశారు.

ప్రజలు నిర్మాణాత్మక కృషికి పూనుకుని దేశాన్ని సౌభాగ్యవంతం చేయాలని ఆధునిక యుద్ధంలో సేనమాత్రమేగాక ప్రపంచ జనాభా అంతా యుద్ధం చేయవలసి యున్నదని వారు తెల్పారు.

సభకు రాష్ట్రీ భారత సేవక్‌సమాజ్ కన్వీనరు, స్వామి వారినారాయణానంద్ అధ్యక్షత వహించారు.

ఆధునిక శాస్త్ర విజ్ఞానంపై ఉపన్యాసాలు

హైదరాబాద్, జనవరి 13: తెలుగు భాషా సమితి ఆధ్వర్యాన ఆధునికశాస్త్ర, విజ్ఞానవిషయములపై తెలుగులో ఉపన్యాసాలు ఇప్పించే కార్యక్రమమునకు డా. సూరిభగవంతం జనవరి 17 గురువారము సాయంత్రం 5-30 గంటలకు ప్రారంభోత్సవము చేస్తారు. డా. శ్రీపాద గోపాలకృష్ణమూర్తి 'మన జగత్తు' అనే విషయముగూర్చి మాట్లాడుతారు.

నిర్బంధంగా యన్.సి.సి. శిక్షణ

మేజరుజనరలు సింగ్ వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 15: వచ్చే విద్యా సంవత్సరమునుండి శరీర దారుఢ్యముగల కళాశాలల విద్యార్థులకు యన్. సి. సి. శిక్షణ నిర్బంధము చేయబడుతుందని యన్. సి. సి. డైరెక్టరు జనరలు చెప్పారు. యన్. సి. సి. బలగమును రెట్టింపుచేసి 8 లక్షలు చేస్తారన్నారు.

మేజరు జనరలు వీరేంద్రసింగ్ నిన్నఆర్ట్సు కళాశాలలో శ్రీ డి. ఎస్. రెడ్డి అధ్యక్షతను జరిగిన కళాశాలల ప్రిన్సిపాల్సు సమావేశములో మాట్లాడారు.

కళాశాల పనివేళలోజాగ్రత్త వారానికి 4 గంటలు శిక్షణ వుంటుందనీ ఉద్యోగుల అవసరము ఎక్కువ అడునందున సీనియర్ అండర్ ఆఫీసర్లు, సార్జంటులను బోధకులుగా వినియోగించదలచినట్లు, కాడెట్సు శిక్షణకు వారంటు ఆఫీసర్లను వినియోగిస్తారని మేజరు జనరల్ సింగ్ తెలియజేశారు. పైనికోద్యోగులు ఎక్కువగా కావలసిన వున్నందున యన్. సి. సి. శిక్షణ శాశ్వతముగా వుండగలదని అన్నారు.

వచ్చే మేనిశలవుల్లో ఆంధ్రప్రదేశ్, కొన్ని దక్షిణాది రాష్ట్రాలనుండి వచ్చే 300 మందిఉపాధ్యాయులకుశిక్షణ ఇచ్చేనిమిత్తముతరగతులు జరుగుతాయని మేజరు జనరల్ వీరేంద్ర సింగ్ తెలియజేశారు.

యన్. సి. సి. డైరెక్టరు ఎయిర్ కమోడోర్ పి. నత్యనారాయణ లి. కర్నల్ యన్.ఎన్. ఆలక్ కూడా హాజరు అయ్యారు.

ప్రదర్శనంలో రక్షణ సంకేతము విభాగం

హైదరాబాద్, జనవరి 13: నిన్న సాయంత్రము అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనములో ఇ. యం. ఇ. స్టేషన్ కమాండరు కర్నల్ డెక్కానతీమణి శ్రీమతి డెక్కా ప్రారంభించిన రక్షణ సంకేతము విభాగము చూడ ముచ్చటగావుంది.

మేయర్ శ్రీమతి కుముదినీదేవి అధ్యక్షురాలుగావున్న హైదరాబాద్ పౌరరక్షణ సంఘం తాలూకు సంకేతమపసంఘం ఈ విభాగమును ఏర్పాటుచేశారు. మహిళల స్వచ్ఛంద సంకేతమ సంఘం సహకారముకూడా దీనికి వుంది.

ఈ విభాగములో దారులు దుప్పట్లు, పూరగాయలుకొని జవాన్లకు పంపించేవిధ్యాటు వుంది. రక్షణదళము సహాయార్థము లాటరీ కూడా నిర్వహిస్తున్నారు. టిక్కెట్లు స్టాలు వద్దనే దొరుకుతాయి.

దూమపాన ఆదాయం

పొగమేఘాలు—మీరాకకు నిదర్శనమా!

ఉత్తరాపేక్షగల కొత్యాలయమునకు వ్యాపారీత్యా వెళ్లినప్పుడు, మీ ఆగమన సూచకంగా దట్టమైన సిగరెట్ పొగమేఘాలుగాని, మీ రాకకు నిదర్శనంగా నేలమీద సిగరెట్ పీకలు, అగ్గిపుల్లల శేషిగాని దూరిగా వుండ అవసరం లేదు.



ప్రత్యేక సంస్థిరమగు కర్తలు:
గోల్డన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్,
బొంబాయి-నీకి.

భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ

GT 615 Tele. Greens' Advtg.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పబ్లిక్ వర్క్స్ శాఖ

సూపరింటెండింగ్ ఇంజనీరు కార్యాలయం ఫీల్డ్ కంట్రోలు సర్కిల్

పి. డబ్ల్యు. డి. ఏలూరు

టెండరు ప్రకటన

ఈ దిగువ తెలిపిన పనిని నిర్వహించడానికి కంట్రాక్టర్ల వద్దనుంచి సీలు వేసిన టెండర్లు 23-1-1963 సాయంత్రము 4 గంటలవరకూ సూపరింటెండింగ్ ఇంజనీరు, ఫీల్డ్‌కంట్రోలు సర్కిల్, ఏలూరు (పశ్చిమ గోదావరి జిల్లా) ఆంధ్రప్రదేశ్‌చే స్వీకరింపబడి, పదరు టెండర్లు అదేరోజు సాయంత్రం 4-15 గంటలకు టెండరుదార్లు లేక వారి అధికారం పొందిన ఏజంట్లు సమక్షంలో తెరవబడతాయి.

టెండరు షెడ్యూలు, ఇతరపత్రాలను 5-1-63 నుంచి 21-1-63 వరకు యీ టెండరు రోజులలోకూడా కలుపుకొని సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం మేనేజరునుంచి ఆఫీసు పనిచేసే వేళలలో పొందవచ్చు. వీటికై ప్రతి 1కి రూ. 10-20 న. పైసలు (పది రూపాయల ఇరవై నయాపైసలు మాత్రం) (యీ డబ్బు ఎట్టి పరిస్థితులలోను వాపసు చేయబడదు) చెల్లించాలి.

వరుస నెం.	పని పేరు	బయానా ధనం	పూర్తి చేయు వలసిన కాలం	కంట్రాక్టు పద్ధతి
1.	జిల్లా, తాలూకా, శ్రీకాకుళం పట్టణం నాగావళినది ఎడమవైపు స్మశాన వాటిక వద్ద మట్టిగుట్ట నుంచి శ్రీకాకుళం పట్టణ సరిహద్దులలోని జి. ఎన్.టి. రోడ్డు వంతెన యొక్కయు/ఎస్ వరకు కట్టలు వేయుట	3580	ఏడు నెలలు	కె-2 (సీల్ వర్క్)

ఏలూరు 21-12-62

డి. సత్యనారాయణ
సూపరింటెండింగ్ యింజనీరు
ఫీల్డ్ కంట్రోలు సర్కిల్ ఏలూరు.

ఆంధ్రప్రదేశ్ జైళ్ల డిపార్టుమెంటు

టెండరు నోటీసు

ఈ క్రింద నుదహరించబడిన జైళ్ళకు తేదీ 1-4-1963 నుండి 31-3-1964 వరకు ఆహారపదార్థములు, యితర కిరాణా సరకులు సప్లయి చేయుటకు సీలు వేయబడిన టెండర్లు సదరు జైళ్ళకు యెదురుగా వ్రాయబడిన తేదీలలోగా అంగీకరింపబడును.

వరుస నెం.	జైలు పేరు		టెండరు అంగీకరించుటకు ఆఖరు తేదీ
1.	జిల్లా జైలు, విజయవాడ	...	గురువారము 7-2-1963
2.	సెంట్రలు జైలు, విశాఖపట్నము / బోర్స్టల్ స్కూలు, విశాఖపట్నము	...	శుక్రవారము 1-2-1963
3.	క్యాంప్ జైలు, నాగార్జునసాగర్	...	సోమవారము 4-2-1963
4.	స్పెషల్ సబ్ జైలు, నెల్లూరు	...	బుధవారము 6-2-1963
5.	సెంట్రలు జైలు, రాజమండ్రి	...	బుధవారము 6-2-1963
6.	సెంట్రలు జైలు, వరంగల్లు	...	శనివారము 9-2-1963
7.	జూనియర్ పర్సిఫైడు స్కూలు ఫర్ బాయ్సు, ఏలూరు		శనివారము 9-2-1963
8.	సెంట్రలు జైలు, హైదరాబాదు & జిల్లా జైలు, సికింద్రాబాదు, జూనియర్ పర్సిఫైడ్ స్కూల్ ఫర్ బాయ్సు, హైదరాబాదు, గరల్స్ పర్సిఫైడ్ స్కూలు, అగ్రికల్చరి హోమ్ ఫర్ బాయ్సు మరియు రిమాండ్ హోమ్ ఫర్ గరల్సు, హైదరాబాదు.		సోమవారము 11-2-1963
9.	జిల్లా జైలు, నంగారెడ్డి	...	బుధవారము 13-2-1963
10.	జిల్లా జైలు, కరీంనగర్	...	గురువారము 14-2-1963
11.	జిల్లా జైలు, మహబూబ్ నగర్	...	శనివారము 16-2-1963
12.	జిల్లా జైలు, నల్లగొండ	...	సోమవారము 18-2-1963
13.	సబ్ జైలు, గ్రేడు II, గుంటూరు	...	సోమవారము 18-2-1963
14.	రిమాండ్ హోమ్, విజయవాడ	...	బుధవారము 20-2-1963

(పై తేదీలు మాన్యుఫాక్చరీ సెక్షనులకు కూడ అన్వయించును)

(2) హైదరాబాదు, సికింద్రాబాదులోని జంటనగరములలోని అన్ని జైళ్ళకు, సంస్థలకు సరకులు సప్లయిచేయుటకు హైదరాబాదు సెంట్రలు జైలు సూపరింటెండెంటువారు కామన్ టెండర్లు (Common Tenders) అంగీకరించెదరు.

(3) సెంట్రలు జైలు, విశాఖపట్నము, బోర్స్టల్ స్కూలు, విశాఖపట్టణము, కెండింటికీ, విశాఖపట్టణము సెంట్రలు జైలు సూపరింటెండెంటువారు కామన్ టెండర్లు (Common Tenders) అంగీకరించెదరు.

(4) పూర్తి వివరములు సదరు జైలు సూపరింటెండెంటులకు వ్రాసికొని పొందవలెను.

యస్. యం. హస్సన్,
ఆంధ్రప్రదేశ్ జైళ్ళ ఇన్స్పెక్టరు జనరల్, హైదరాబాద్ (ద).

టెండరు నోటీసు నెం. 14

ప్రాజెక్టు ఇంజనీరు, సింధబక్ (డగ్స్ ప్రాజెక్ట్, గాంధీభవన్, హైదరాబాద్ (ఆ.ప్ర.) వారు యీ క్రింద వివరించిన పనులు చేయుటకై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రపు బ్లిడ్‌వర్క్స్ డిపార్ట్‌మెంటు, రైల్వేలు, ఎం. ఇ.ఎస్.వగైరా యందు రిజిస్టరైన I వ తరగతి కంట్రాక్టర్లనుండి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

	పని పేరు	కంట్రాక్టు సుమారు మొత్తం	వెల్లించవలసిన ఎర్నెస్టు పైమ్ము	పేల్చ్‌టాక్సుతో లోబం/ఎం. ఓ. గా వెల్లించవలసిన	పనిపూర్తి కావలసిన కాలము టెండర్ పెట్టువెం
		రు.	రు.	రు.	
1	హైదరాబాద్, కూకట్‌పల్లి యందలి ఎన్. డి. పి. టవున్ షిప్ ఏరియాలో రోడ్ల నిర్మాణము (సీలింగ్, మెటలింగ్, మరియు నల్లకప్పు వేయుట)	2,53,000	6,325	11-22	12 నెలలు
2.	కూకట్‌పల్లి టవున్ షిప్ ఏరియాలో డ్రాప్స్‌యొక్క స్ప్రింక్ కవ్ స్ప్రింక్లన్ రీమోడల్ చేయుట	4,15,500	10,390	25-50	15 నెలలు

టెండరు ఫారములు 31-1-1963 సా॥ 3-30 గంటలవరకు అందుకొనబడును.

2. టెండర్లను క్రింది నంతకముదారునికి 31-1-1963 తేదీ సా॥ 4 గం.లకు తెరువబడును.

3. షెడ్యూల్సు, స్పెసిఫికేషను వగైరాలలోనున్న టెండరు ఫారముల సెట్లు, 1963 జనవరి 16-వ తేదీనుండి 1963 జనవరి 28-వ తేదీవరకు ఉ॥ 10 గం.లమొదలు సా॥ 3-30 గంటలవరకు ఆఫీసువనిచేయు దినములలో విక్రయింపబడును. టెండరు డాక్యుమెంట్లకై చెల్లించిన విలువ తిరుగజమరాదు.

4. తమ ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు దాఖలుపర్చినవారుమాత్రమే ఈ పనికి టెండర్లు పెట్టుటకు అర్హులు.

5. ఎం.డి. ఎస్. ఎస్. మరియు మద్రాస్ హైవేస్ మాన్యువల్ ప్రకారము పనులు జరుపవలెను.

6. పనియిచ్చిన 8 దినములలోగా ప్రాజెక్టు అధికార్లు పూర్తిచేసిన అగ్రిమెంటు బాండుమీద నంతకముచేసి, విజయముపొందిన కంట్రాక్టరు అగ్రిమెంటు చేసికొనవలెను.

7. ఎర్నెస్టు పైమ్ము, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్‌లో "ఇండియన్ డ్రగ్స్ & ఫార్మక్యూటికల్స్ లిమిటెడ్" భాతాకు చెల్లించవలెను. పై పేరున బ్యాంక్ డ్రాఫ్ట్ ద్వారా హైదరాబాదులోని యే షెడ్యూల్డు బ్యాంకుమీద డ్రాఫ్ట్‌పంపినా అంగీకరింపబడును. కాని చెక్కులు తీసికొనబడవు.

8. కంట్రాక్టరులు తాము రాష్ట్ర పి. డబ్ల్యు. డి., రైల్వేలు వగైరాలయందు రిజిస్టరైన వివరములు, టెండరు ఫారములు పొందుటకుముందుగా చూపవలసియున్నచో చూపుటకు సిద్ధముగా నుండవలెను.

9. ఇతర ప్రాంతములనుండి టెండరు డాక్యుమెంట్లు తెప్పించుకొనగోరు కంట్రాక్టరులు, తగినవ్యవధి ఉండేట్లుగా దరఖాస్తుచేస్తూ, టెండరు ఖరీదుచెల్లించిన ఎం. ఇ. రశీదు కూడా జతపర్చవలెను. పోస్టులు ఆలస్యములకు యీ అర్డర్ నైజేషన్ యేమాత్రము జవాబుదారి వహించదు.

"గాంధిభవన్,"
హైదరాబాద్ ఎ.పి.,
28-12 62.

ఫార్ ఇండియన్ డ్రగ్స్ & ఫార్మస్యూటికల్స్ లిః
(టి. వీరనాథ్‌రాయ్)
ప్రాజెక్టు ఇంజనీర్.

క్రీడారంగం

ఆంధ్రకు తిరిగి బాడ్మింటన్ బిరుదు

మైసూర్‌కు ద్వితీయ స్థానం

తుంగభద్ర (ఆనకట్ట) పాంతం, జనవరి 14: నేటికిక్కడ ఎనిమిదవ జాతీయ బాల్ బాడ్మింటన్ పోటీలలో ఆంధ్ర; హైదరాబాద్‌ను 29-2, 29-13 పాయింట్లతో ఓడించి 195-9 లోపలె తిరిగి ఈ సారి ఛాంపియన్‌షిప్‌చే బట్టింది.

సీనియర్‌ల పోటీలలో ఆంధ్రజట్టు ఒక్కటే ఓటమి ఎరుగనిది.

బాలుర ఛాంపియన్‌షిప్‌ను ఆంధ్ర ఈ యేడుకూడా నిలుపుకొన్నది: నేడు కడపటి పోటీలో ఆంధ్రబాలురు మైసూరుబాలురను 29-12, 19-28 పాయింట్లతో ఓడించారు.

జూనియర్ పోటీలలోకూడా ఓటమి ఎరుగని జట్టు ఆంధ్ర ఒక్కటే

సీనియర్‌లు పోటీలు పూర్తి అయ్యేటప్పటికి వివిధ రాష్ట్రాలు పాలొన్న మ్యాచిలసంఖ్య, వాటిలో ఓడిపోయినవాటి సంఖ్య, గెలుపు కొన్నవాటి సంఖ్య దిగువ వరుసగా తెల్పబడినవి:

ఆంధ్ర—9-0-9
మైసూర్—9-2-7
హైదరాబాద్—9-3-6
కర్నాటక్—9-3-6
మద్రాసు—9-3-6
కేరళ—9-4-5
బొంబాయి 9-7-2.
మహారాష్ట్ర 9-7-2.
బెంగాల్ 9-8-1.
రాజస్థాన్ 9-9-0.

నిన్న జరిగిన మ్యాచిల ఫలితాలని (మొదట సేర్చున్నజట్టు గెలుపొందినట్లు)

ఆంధ్ర: కేరళ 29-23, 29-16.
హైదరాబాద్ రాజస్థాన్ 29-11, 29-7.
మైసూర్: మద్రాసు 14-29. 29-26, 29-24.

బెంగాల్‌కు జాతీయ ఫుట్‌బాల్ బిరుదు

మైసూర్‌పై 2-0 గోలులతో గెలుపు

బెంగుళూరు, జనవరి 14: నేటి సాయంకాలమిక్కడ జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలో హైనల్సులో బెంగాల్, మైసూర్‌ను 2-0 గోలులతో ఓడించివేసింది. 30 వేల మంది ప్రేక్షకుల సమక్షాన కంఠీరవ స్టేడియమ్‌లో జరిగిన ఈ పోటీలో ప్రథమార్థం కూడవలో బెంగాల్ రైట్ ఎక్స్‌ట్రీమ్‌పిలు దాస్ ఒక గోలు, ద్వితీయార్థంలో గర్నర్‌కీంగ్ నుంచి పూర్తికాయిన్న రెండవగోలు సాధించారు.

బెంగాల్ కెప్టెన్ శ్రీ బలరామ్ రక్షణ శ్రేణిలోని దాస్‌బహదూర్ మిక్కిలి ప్రతిభావంతంగా ఆడినారు.

మైసూర్ ఆటగాళ్ళలో చురుకుదనం లేకపోవడం, మొదటి గోలుతగానే చప్పబడి పోవడంవారి ఓటమికి దారితీసింది. బెంగాల్ ఆడాగాళ్ల అమితవేగాన్ని, శక్తి యుక్తులను ప్రదర్శించారు.

ఇంతవరకు బెంగాల్ 11 సార్లు ఛాంపియన్‌షిప్ చేబట్టింది.

మైసూర్‌మంత్రి శ్రీ ఆర్. ఎమ్ పాటిల్ బెంగాల్‌జట్టును సంతోష్‌ట్రాఫీ బహూకరించారు.

రెండుజట్లు ఆటగాళ్ళ పేర్లని.

బెంగాల్: తంగరాజ్, రహమాన్, అరుగ్ ప్రోష్, ఎస్. బెనర్జీ, కెంపయ్య, రామ్ బహదూర్, దీపుదాస్, ఎస్. సంధి, ఎస్. పురకాయస్థ బలరామ్ (కెప్టెన్), ఎస్. ఛటర్జీ.

మైసూర్ ముత్తు, అమ్మయ్య, రామకృష్ణ పుట్టస్వామి, కృష్ణబీరావు. క్లాసియర్. ముజీబుల్లా (కెప్టెన్) నారాయణస్వామి, ఎతిరాజ్ లతీఫ్‌ఖాన్ (సబ్‌స్టిట్యూట్ ఎస్తార్ హుసేన్), సర్మద్‌ఖాన్.

వీరరాఘవ బృందం వ్యాయామ ప్రదర్శనలు

మద్రాసులో

మద్రాసు, జనవరి 15: వ్యాయామాచార్యులు, "వ్యాయామ కళ" సంపాదకులు శ్రీ గజశ్రీ వీరరాఘవ గుప్త తమ శిష్యబృందం సమేతంగా శనివారం నాడు మద్రాసులో ఎన్. యు. సి. ఉత్సవంలో వ్యాయామ ప్రదర్శనలు జరిపి రజతపాత్రల బహూకృతి పొందారు.

ఆచార్య వీరరాఘవ గుప్తకు 65 వ సంవత్సరం నడుస్తున్నా బలమైన శరీరగోలుసుమ త్రాంచి ప్రేక్షకులను చెరువు గొల్పినారు. శ్రీయుతులు కె. మోహనరావు, చెన్నయ్య రమేష్‌బాబు, గార్లపాటి శివాజ్జయోగి. అనన, సూర్యనమస్కార, క్షత్రియ వదర్శనలు, కండ ప్రదర్శనము, బరువు ప్రదర్శనము జరిపారు.

వ్యాయామ ప్రచారార్థం వీరు మద్రాసులోనేగాక ఉత్తరదేశంలోగూడా ప్రదర్శనలిచ్చేందుకు, 16 మిల్లిమీటర్ల ఫిల్మునిస్తి ప్రదర్శించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తున్నది.

ఇంగ్లండుపై ఆస్ట్రేలియా విజయం

మూడవటెస్ట్ క్రికెట్ పోటీలో

సిడ్నీ, జనవరి 15: నేటికిక్కడ మూడవ టెస్ట్ క్రికెట్ పోటీలో ఆస్ట్రేలియా ఇంగ్లండును ఎనిమిదివికెట్ల తేడాతో ఓడించింది. పోటీకాలం ఇంకా రోజన్నర వుండగానే పోటీ ముగిసింది.

స్కోరు: ఇంగ్లండు 279; 104.
ఆస్ట్రేలియా: 319, రెండు వికెట్లకు 67.

ఇప్పటికి ఇంగ్లండు, ఆస్ట్రేలియాలు చెరి ఒక టెస్ట్‌పోటీని గెలుచుకోగా ఒకటి "డ్రా" అయినది.

రష్యా కలిసివస్తేనే రాజీకి అవకాశం

దేశ పరిస్థితిపై దేశంలో కెనెడీ వెల్లడి: నాస్సావ్ ఒప్పందంపై వివరణ

వాషింగ్టన్, జనవరి 15:

కమ్యూనిస్టు ప్రపంచంలోనూ, తదితరత్రానూ కూడా 'గాలిలో మార్పు' కనిపిస్తున్నదనీ, ఇరువర్గాలూ కొన్ని విషయాలలో సమాధానం కుదిరే సావకాశం కలదనీ అమెరికా అధ్యక్షుడు కెనెడి అన్నారు.

క్యూబాను అణ్వస్త్ర స్థావరంగా మార్చుటానికి రష్యా చేసిన ఆకస్మిక ప్రయత్నం, భారత్‌పై చైనా దాడి తటస్థ రాజ్యాలను విభ్రాంతిలోముంచివేశాయని భారత్‌కు అమెరికా సత్వర సహాయం, కాంగో, కటాంగాల విలీనానికి అమెరికా సమితిద్వారా తన మద్దతు నివ్వటం, నిరాయుధీకరణకు, పర్యవేక్షణ నిమిత్తాలనకు అమెరిగా చేస్తున్న కృషి తటస్థ రాజ్యాలకు తిరిగి ధైర్యాన్ని చేకూర్చాయని శ్రీ కెనెడి చెప్పారు.

పాత పలనతత్వం సమసిపోతున్నకొద్దీ కమ్యూనిస్టు రాజ్యాల కొత్త పలనవాదం గతంలోకన్నా తీవ్రంగా నిలబడుతున్నదని నేడు ప్రపంచ సంఘర్షణలోని సమస్య కమ్యూనిస్టులు పెట్టబడిదారీతనంమధ్యసంఘర్షణకాదని దుర్క్రమణ, స్వాతంత్ర్యాలమధ్య సంఘర్షణ అని వారు తెల్పారు.

చైనా-రష్యా వివాదాలను గురించి ప్రస్తావిస్తూ వారు ఆ రెండు దేశాల లక్ష్యాలు ఒకటేనని అనుసరించే పద్ధతుల్లో మాత్రమే భేదాలు వస్తున్నాయని తెల్పారు.

బయట దేశాలకు అమెరికా ఆయుధ, ఆర్థిక సహాయ కార్యక్రమాలను కొనసాగించవలసిన అవసరాన్ని వారు నొక్కి చెప్పారు. దారిద్ర్యం, నిరాశలను తరిమివేయటానికి విశ్వంజరిపే పోరాటంలో తన శక్తి సంపదలన్నిటినీ వెచ్చిస్తున్న దేశం తన రక్షణబలంపై సర్వదృష్టిని కేంద్రీకరించటం కష్టమని, కమ్యూనిజం అరికట్టటము గురించి ఉపన్యాసిస్తున్న అమెరికన్లు, కమ్యూనిస్టురాజ్యం దాడి జరుపకుండా వీటా రక్షణకోసం 5000 కోట్ల డాలర్లు ఖర్చు పెడుతున్న అమెరికన్లు ఇతర దేశాల స్వాతంత్ర్య రక్షణకు సహాయపడకపోవటంలో అర్థం ఉండదని వారు తెల్పారు.

బరోసా సమిష్టి వివిధలో ఆంక్షలు, రక్షణలు ఏర్పడితే అది వివిధ ప్రాతిపదిక సూత్రాలకే ముప్పు తెస్తుందని వ్యాపారాభి వృద్ధిని పెంపొందించటానికి తాము కాంగ్రెసు తమ కివ్వబడిన అధికారాలను వినియోగిస్తామని శ్రీ కెనెడి చెప్పారు.

మందుల ధరల ప్రదర్శనం

ప్రభుత్వ ఉత్తర్వు

హైదరాబాద్, జనవరి 13: కొనబోవటానికి వచ్చేవారికి సులభముగా తెలుసుకొనుటకు వీలైన రీతిలో మందుల ధరలను దుకాణాల్లో ప్రదర్శించాలని మందులు అమ్మే దుకాణదార్లు అందరినీ ప్రభుత్వము ఆదేశించింది. నిర్ణీత ధరకు మించి మందులను అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకొనుటకు వీలుగా డ్రగ్ కంట్రోలు అధికారులకు షోకాజ్ నోటీసులు ఇచ్చారు.

హైదరాబాద్, జనవరి 13: ఉస్మానియా విశ్వవిద్యాలయం 20 వ తేదీ సా. 5-30 లకు ప్రత్యేక స్నాతకోత్సవములో కెబినెట్ ప్రధానమంత్రి శ్రీ రషీద్ అలీ అహమ్మద్ కరాచీకి డాక్టర్ ఆఫ్ లాస్ (అనరిస్‌కాసా) ప్రసాదిస్తారు.

తూర్పు గోదావరి అభివృద్ధికి 18 కోట్ల ఖర్చుతో పథకాలు

జిల్లా పరిషత్తు నిర్ణయం: రాష్ట్రప్రభుత్వ ఆమోదానికి అభ్యర్థన

(స్వకీయ విలేఖరి)

కాకినాడ, జనవరి 8: దేశంలో ఏర్పడిన ప్రస్తుతపు అత్యవసరపరిస్థితులను పురస్కరించుకొని, తూర్పుగోదావరిజిల్లా పరిషత్తు వారు తమ నిధులను, సిబ్బందిని రక్షణ కార్యక్రమాలకు దోహదమివ్వడానికి వినియోగించాలని తీర్మానించారు. దుబారాఖర్చులను తగ్గించి అత్యవసరపు ఖర్చులు చేస్తూ తృతీయప్రణాళికను అమల జరుపుతూ ఆదనపు కార్యక్రమాలు నిర్వహించడానికి సంసిద్ధతను వెల్లడించారు. ప్రతిగ్రామంలోను వలంటీరుదళాలను, శ్రామిక బ్యాంకులను ఏర్పాటుచేయడానికి నిశ్చయించారు.

జిల్లా రక్షణసంఘంవారు జాతీయ రక్షణ నిధికి సుమారు కోటిరూపాయలు సమర్పించాలని భావించారు. కాని ఇంతవరకు రు 658170 లు 4276 రూ.ల కిమ్మత్తుచేసే బంగారము మాత్రమే వసూలు అయింది. ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి జనవరి నెలలో జిల్లాలో పర్యటనకు వచ్చేనాటికి కనీసం 25 లక్షల నిధిని సేకరించాలని పరిషత్తు అధ్యక్షులు శ్రీ తోట రామస్వామి, జిల్లా కలక్టరు డాక్టర్ రాంకె. వేపా పరిషత్తు సభ్యులకు, సమితి సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

సమావేశం ప్రారంభంలో పిఠాపురం పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ తుమ్మల శ్రీరాములు మరణానికి సభవారు సంతాపం ప్రకటించారు.

1962-63 సంవత్సరపు నికర ఆయవ్యయాలను, 1963-64 బడ్జెట్టు అంచనాలను స్వల్ప సవరణలతో సభవారు ఆమోదించారు. షెడ్యూల్ జాతులకు, వెనకబడిన తెగలకు 1962 నవంబరునెల ఆఖరుకు జిల్లాలో సాంఘిక సంక్షేమశాఖ నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమాల నివేదికను పరిషత్తుకు సమర్పించారు. కొత్తపేట తాలూకా వడ్డీపర్రు గ్రామానికి చెందిన లంకలలో పంటలు నష్టమైన కారణంగా 1364 వ ఫసలికి పరిషత్తుకు రావలసిన సెస్సు మొత్తం 805 రూ. లను రిమిషను ఇవ్వాలని తీర్మానించారు.

తృతీయ ప్రణాళికకాలంలో జిల్లాలో సుమారు 1812 లక్షం రూపాయల వ్యయంతో కూడిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల పథకాన్ని ఆమోదించాలని ప్రభుత్వానికి సిఫారసు చేశారు. విద్యాశాఖ డైరెక్టరు సూచన ప్రకారం జిల్లాలో ఇంగ్లీషు మీడియం రెసిడెన్షియల్ సెకండరీ పాఠశాల స్థాపనకు ప్రతి సంవత్సరము 25,000 రూ.ల నిధిని జిల్లా పరిషత్తు ఇచ్చుటకు అంగీకరించారు.

జిల్లాలోని మద్యనిషేధపు తీరును గురించి పరిషత్తు పూర్వం చేసిన తీర్మానంపై ప్రభుత్వం తగు చర్య తీసుకోవాలని విజ్ఞప్తిచేస్తూ మరొక తీర్మానం చేశారు.

శ్రీ శింగంశెట్టి వెంకట్రాజు శ్రేష్ఠి మృతి

పరపాపురం, జనవరి 8: స్థానిక ఆర్య వైశ్య సంఘ స్థాపకులు మాజీ అధ్యక్షులు శ్రీ శింగంశెట్టి వెంకట్రాజుశ్రేష్ఠి ఈ వెల 3 వ తేదీన స్వర్గస్థులైనారు. వయస్సు 80. కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వీరి మరణానికి సంతాపం తెలియజేస్తూ స్థానిక వ్యాపారులు తమ దుకాణాలను మూసివేశారు. (స్వ. వి)

కర్నూలులో బస్సుల జాతీయం

రవాణామంత్రికి శ్రీశైలం దేవస్థానం విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 12: శ్రీశైలము దేవస్థానమునకు సంబంధించిన బస్సులను జాతీయము చేయకుండా దేవస్థానమునే నడుపుకోనివ్వాలని నిన్న రవాణాశాఖ మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తికి శ్రీశైలం దేవస్థానము సర్క్యాన తెలుపుకోబడింది. ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రముఖ యాత్రా కేంద్రమునుంచి, ప్రధాన రైల్వే కూడలినుంచి ఈ బస్సులు యాత్రికులకు సౌకర్యముగా వుండటమేగాక దేవుని ఆదాయమునకు ఇవి ఆధారముగా వున్నవని అప్పచేసి కొన్న ఈ బస్సులు ఇంకా అప్పుతీరలేదని చాలా కాలానికి శ్రీశైలానికి కొండలపై నుంచి రాస్తా వేయబడి మొదటినుంచి దేవస్థానము బస్సులే యాత్రికులను చేరవేయుచున్నవని తెలుపబడింది.

కర్నూలు జిల్లాలో 63 మార్గాలలో 200 బస్సులను ప్రభుత్వము జాతీయంచేయ ప్రకటించింది. నిన్న బస్సుల యజమానులు ప్రభుత్వానికి ఇష్టపడు ఈ బస్సులను జాతీయం చేయరాదని, దేశములో ఏర్పడిన అత్యవసర పరిస్థితి దృష్ట్యా తొందరపడరాదని జాతీయము చేసినచోట వేళకు బస్సులు నడపక ప్రయాణీకులకు కష్టాలు ఎక్కువై ఇబ్బందులు పెరిగినవి గనుక వెంటనే జాతీయం చేయరాదని విన్నవించుకున్నారు.

ఆంధ్ర ఫిలిం ఛాంబర్ కృషి

విజయవాడ, జనవరి 12: లోగడ అత్యవసర పరిస్థితులు ప్రకటించబడగానే ప్రధాని నెహ్రూ, ముఖ్యమంత్రి శ్రీ విజయ సంజీవరెడ్డి పిలుపునందుకొని ఆంధ్ర ఫిలిం ఛాంబర్ రక్షణ నిధికి లక్షరూపాయలు సేకరించాలని ప్రదర్శకులకు, నిర్మాతలకు, డిస్ట్రిబ్యూటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ విజ్ఞప్తి సమర్పించిన ఛాంబర్‌వారు 75 వే రూపాయలను ఇప్పటివరకు సేకరించారు. ప్రేక్షకులవద్దనుండేకాకుండా ప్రదర్శకులు కూడా ఆయా జిల్లాకలెక్టర్లద్వారాను, సేల్స్‌టాక్స్ డిపార్టుమెంటుద్వారాను వారికి వీలయినంత ధనం ఇచ్చారు. ఈ మొత్తము సుమారు 75,000 లకు చేరవచ్చునని.

ఫిలిం ఛాంబర్‌వారు శ్రీ సంజీవరెడ్డి కలుసుకొనగా యీనాటి అత్యవసర పరిస్థితులనుబట్టి దాంబర్‌యిచ్చే లక్ష రూపాయలు సరిమాత్రం చాలదని చెప్పడమేకాకుండా వారు 'మీరు ప్రదర్శనలద్వారా ప్రేక్షకుల వద్దనుండి వసూలుచేసి ఇవ్వడంకాదు, మీరే విరాళాలివ్వాలి' అని తెలియజేశారు. శ్రీ సంజీవరెడ్డి సందేశాన్ని అనుసరించి ఫిలిం ఛాంబర్ ప్రముఖులు ప్రతిరోజూ ఆరోజువచ్చే నికర వసూళ్ళలో 1% ప్రభుత్వానికి రక్షణనిధికింద ఇవ్వవలెనని నిర్ణయానికి వచ్చారు. ఈ నిర్ణయం యీనెల 14 వ తేదీ సంక్రాంతి పండగనుండి అమలు జరుపవలెని నిర్ణయించారు. దీనివల్ల వచ్చే ఆదాయం ప్రేక్షకుల వద్దనుండి వసూలు చేసినదికాదు. ఇది ఫిలిం పరిశ్రమ ప్రతినెలా ఇచ్చే విరాళం.

చలనచిత్ర పరిశ్రమద్వారా ప్రభుత్వమునకు ఒక్క వినోదపు పన్నుద్వారానే సుమారు ఒక కోటి రూపాయలు ఆదాయం వస్తోంది. అనగా సంవత్సరమునకు 5 కోట్ల రూపాయల ఆదాయం చలనచిత్ర పరిశ్రమకు వస్తోందన్నమాట. దీనిబట్టి 1% నెట్ కలక్షన్లు అనగా సుమారు 35 వేల రూపాయలు ప్రతినెలా ప్రభుత్వానికి రక్షణ నిధికింద సమర్పించబడుతుంది. సంవత్సరానికి సుమారు 4 లక్షల రూపాయలు సమర్పించబడుతుంది. ఈ విధమయిన కృషి ఫిలిం ఛాంబర్‌వారు బాధ్యతగా సహృదయంతో స్వీకరిస్తున్నారు. ఈ విధముగా పన్చిన మొత్తమును జిల్లా కలెక్టరు లేక సేల్స్‌టాక్స్ డిపార్టుమెంటు ద్వారా రక్షణకిధికి సమర్పించబడుతుంది.

ఈ సందర్భంలో చిత్తూరు జిల్లా కలెక్టరు గారు టిక్కట్టుపైన 'ఏటా' కొంతమొత్తమును కలిపి, ఆ విధముగా అమ్మిన తరువాత కలిపిన మొత్తమును రక్షణ నిధికి సమర్పించాలని, ఆ విధంగా వసూలు చేసే పద్ధతి అమలు జరుపాలని నిర్ణయించారని తెలుస్తున్నది. కాని ఇలాంటి పద్ధతి సమంజసం కాదనీ, ఆ విధముగా తీసుకోవడం వలన పరిశ్రమనుండి కాకుండా ప్రేక్షకుల వద్దనుండి వసూలు చేసినట్లవుతుందనీ వేరే వివరించి చెప్పనక్కరలేదు.

నిర్మాత శ్రీ బి. విఠలాచార్య ఆంధ్ర ఫిలిం ఛాంబర్ ద్వారా రక్షణ నిధికి 5,000/- లను సమర్పించారు.

హైదరాబాద్, జనవరి 14: గ్రామాలనుండి వచ్చేరోగులకు వైద్య చికిత్సకోసము రేపటినుండి ఖమ్మంలో వైద్యశిక్షణా కేంద్రమును నిర్వహిస్తారు. సరోజినీదేవి వైద్యశాల ఆస్పత్రి నిర్వహిస్తున్న ఈ 27 వ శిబిరమునకు ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ శంకరాప్రసాద్ ప్రారంభోత్సవము చేస్తారు. శిబిరము ఒకనెలరోజులు జరుగుతుంది.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 6; రా॥ 9.]

గురువారం, జనవరి 17

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 కార్యక్రమ వివరణ, 6-45 భక్తిరంజని (విజయవాడనుండి రిలే), 7-15 నేటి విశేషం, 7-20 సంగీత శిక్షణ, 7-30 సంగీత పరిచయ కార్యక్రమము, 7-45 భక్తి సంగీత్, 8-15 హిం. వా. 8-20 విజయవాడ వలె, 9-05 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 స్త్రీల కార్యక్రమము (ఉర్దూ), 1-30 లలిత్ సంగీత్: దేశభక్తి గీతాలు, 1-45 విరాట్ సంగీతము, 2-00 హైదరాబాద్ బి వలె, 2-10 ఉ. వా. 2-20 బి వలె, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 5-00 స్థానిక ప్రకటనలు, 5-05 ప్రాం. వా. 6-20 నవాల్ నవాల్: ఉర్దూలో కదంబ కార్యక్రమం, 7-15 మరాఠీ శ్రోతలకు, 7-30 ఉ. వా. 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాస్‌నుండిరిలే), 8-30 రేడియో నాటకం, 8-40 (ఢిల్లీనుండి రిలే), 8-55 (ఢిల్లీ నుండి రిలే), 9-15 ఢిల్లీ నుండి రిలే, 9-30 (ఢిల్లీనుండి రిలే). 10-15 దేశభక్తి పాటలు, 10-35 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

(89.42 మీటర్లు.)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 7-45 ప్రసారసమాప్తి.

49.02 మీటర్లు.

8 ఎ వలె 9-05 ప్రసారసమాప్తి.

(42.02 మీటర్లు)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె 1 స్వామి వివేకానందరూపకము 1-30 ఎ వలె 2 వాతావరణసూచన వివేకానంద స్వామి పై పాటలు 2-30 ప్రసారసమాప్తి.

(60.12 మీటర్లు)

సా॥ 6 ఎ వలె 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 వివేకానందుని ఆర్థభాగ రోయ ము 7-45 ఎ వలె 10-35 ప్రసారసమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-35 ప్రసార రంగగీత్ 6-45 భక్తిరంజని 7-15 నేటి విశేషం 7-20 సం

నగల అమ్మకం గడువు పెంపుకు ప్రభుత్వ వైముఖ్యం

14 కారెట్‌కు బదులు 18 కారెట్ నగలు అమ్మనివ్వాలని వర్తకుల సూచన

పాత నగలతో కాలం గడుపుతూ కొత్త నగలు మానవలసిందిగా స్త్రీలకు అధికారుల విజ్ఞప్తి

బొంబాయి, జనవరి 14 :

అత్యవసర పరిస్థితి అమలులో వున్నంతకాలం బంగారు నగలను కొనవద్దని, పాత నగలనే వాడుకుంటూ వుండవలసిందని బంగారు బోర్డు అధ్యక్షుడు (శ్రీ జి. బి. కోటక్ స్త్రీలను కోరుతూ నేడు ఒక విజ్ఞప్తిని జారీ చేశారు.

పెళ్లిళ్ల సమయంలో పెండ్లికుమార్తెలకు బంగారం బదులు రక్షణపత్రాలను పూలతో, నగకట్టు క్రింద ఇచ్చే ఆచారాన్ని ప్రారంభించేయవలసిందిగా గూడా ఆయన కోరారు.

"జాతీయ రక్షణపత్రాలు ఏటా అదాయం ఇస్తాయి. ఆ ఆదాయాన్ని పొందుతూ పెండ్లికుమార్తెలు తమ అనంతర జీవితంలో తల్లులను ఎప్పుడు గుర్తుపెట్టుకుంటూ వుంటారు" అని ఆయన అన్నారు.

సువర్ణ నియంత్రణ నిబంధనలు జారీ అయిన తర్వాత ప్రజలు బంగారు నగలను ఎగబడి కొనుక్కుంటున్నారు. ఇంకోవైపు గడిస్తే, మేలిబంగారు నగలు అమ్మే వీలు వుండదు. బొంబాయిలో నగల వ్యాపారులు బంగారం గ్రాము 1 కి॥ 12, లు చొప్పున వెలకట్టి నగలు అమ్ముతున్నారు. ఇక మజూరీ రేటు మామూలు రేటుకన్నా 8. 4 రెట్లుగా వుంటున్నది. ఈ పరిస్థితులలో శ్రీ కోటక్ ప్రకటన వెలువడింది.

బంగారు బోర్డు సమావేశం ఈనెల 18, 19 లో బొంబాయిలో జరుగుతుంది. అప్పుడు వీరు ప్రభుత్వం జారీచేసిన నిబంధనల అనంతరం బంగారు బజారులో ఏర్పడ్డ పరిస్థితిని గూర్చి చర్చిస్తారు. అలాగ శ్రీ కోటక్ తమ ప్రకటనలో ఈ నిబంధనలకు సంబంధించిన కొన్ని ముఖ్యాంశాలను తమ ప్రకటనలో వివరించారు: "ప్రభుత్వం నగలను వుంచుకోరాదు అనడంలేదు. కొత్తనగలు కొనుక్కోరాదు గూడా అనడంలేదు, కాని అ కొనుక్కునే కొత్తనగలు, 14 కారెట్ బంగారానికి మించి వుండరాదని మాత్రం ఆదుపు పెట్టింది. ప్రపంచంలో ఇతరదేశాలలో నగలకు ఈరకం బంగారాన్నే వాడుతున్నారు. అట్లాగే మనదేశంలో గూడా ఈ 14 కారెట్ నగలను కొనుక్కోవడం వల్ల, మనం దేశానికి సేవచేసిన వాళ్లు అవుతారు" అన్నారు.

దేశంలో బంగారం ధరలు అధికమై వుంటున్నందువల్ల దొంగబంగారం దేశంలో ప్రవేశిస్తున్నదని, ప్రభుత్వం ఎంత కఠినంగా వ్యవహరించినా, ఈ దొంగ బంగారపు వ్యాపారాన్ని అరికట్టడం అసాధ్యమౌతున్నదని దేశంలో బంగారం ధరతగ్గి, అంతర్జాతీయపు ధరస్థాయికి ఆ ధర వస్తే అప్పుడు ఈ దొంగ వ్యాపారాన్ని అరికట్టడక పోవడం అవుతుందని గూడా కోటక్ ఈ ప్రకటనలో వివరం చేశారు. ఇది

రగగాలి అంటే బంగారం కొనగోలు, దాచుట్లు, మొదలైన పద్ధతులను అరికట్టవలసి వున్నదని, అందుకు ప్రభుత్వం కృత నిశ్చయమైందని ఆయన చెప్పారు.

ఇప్పుడు నగలమీదకు జనం ఎగబడటంతో, నగల రూపంలో లేని బంగారంగూడా దొడ్డిదారిని నగల మార్కెట్టులో ప్రవేశిస్తున్నట్లు, ఈ కొత్తనగలు 14 కారెట్‌కన్నా ఎక్కువ విలువ గల్గి వుంటున్నట్లు తెలియవస్తున్నది. ఎక్సైజు అధికారులు ఇట్టి సందర్భాలను కొన్నింటిని అప్పుడే పసిగట్టారు. దొంగబంగారం క్రింద దానిని వశపరచుకున్నారు. పాతబంగారాన్ని కొత్తనగలుగా మార్చడంగూడా నేర్చినని బంగారం నిబంధనలు చెబుతున్నాయి. ఆ రకం నగలకు ప్రభుత్వం వశపరచుకోవచుమే

ఇప్పుడు ఈ నిబంధనలను కొంతగా సవరించవలసిందని, వస్తుతంవున్న నగలఅమ్మకం గడువునా, ఇప్పటి వెలకుమించి పెడిగించవలసిందని, 14 కారెట్ బంగారం బదులు, నగలకు 18 కారెట్ బంగారాన్ని అంగీకరించవలసిందని దేశంలో నగల వ్యాపారులు కోరుతున్నారు. కాని ఇందుకు బంగారుబోర్డు అంగీకరించే లక్షణమే కన్పించడం లేదు.

వెండికూడా గిరాకి

కిలోగ్రాము ధరలో రు. 9 లు పెరుగుదల

బొంబాయి, జనవరి 14 : బొంబాయిలో వెండి ధర కిలోగ్రాము 1 కి రు. 9 లు చొప్పున పెరిగి, దాదిధర పూర్వం రు. 213 గా వున్నది, ఇప్పుడు రు. 222 లు అయింది.

మార్కెట్ అట్లా ముట్టుకుంటే పెరిగిపోతుంది. కొద్ది మాత్రపు బేరం తగిలినా సరుకు గిరాకీ అయిపోతోంది. బంగారాన్ని వెండిగా మార్చుకునే బేరాలు అధికం కాగలవనే నమ్మకం మార్కెట్‌లో అధికమై, వెండికి ధర పెరిగిపోతోంది. ఒక్క అరగంటలో వెండిధర కిలోగ్రాము 1 కి 214 నుంచి 212 కు పెరిగింది.

కలకత్తా, ఢిల్లీ, మద్రాసు మొదలైన చోట్లనుంచి వస్తున్న వార్తలనుబట్టి గూడా వెండి వ్యవహారం అక్కడగూడా ఇట్లాగే వున్నట్లు తెలియవస్తున్నది.

రాష్ట్రచెరుకు సలహా సంఘం

20 మంది సభ్యులతో ఏర్పాటు

హైదరాబాద్, జనవరి 13 : ఆంధ్రప్రదేశ్ గవర్నరు 20 మంది సభ్యులతో వ్యవసాయమంత్రి అధ్యక్షులుగా రాష్ట్రి చెరుకు సలహాసంఘమును ఏర్పాటు చేశారు.

పరిశ్రమల మంత్రి సహకారశాఖ మంత్రి, పరిశ్రమల డైరెక్టరు, సహకార సంస్థల రిస్ట్రారు అధికార సభ్యులుగా వున్నారు. పంచదార ఫ్యాక్టరీల తరపున 7 గురు చెరుకు వుత్పత్తిదార్ల తరపున 7 గురు మొత్తము 14 మందిని సంఘంలోకి తీసుకుంటారు. ఈసంఘం సంవత్సరానికి రెండు సార్లు సమావేశమవుతుంది. ఈసంఘం వ్యవధి మూడు సంవత్సరాలు. అయితే ముందుగానే రద్దుచేసే అధికారము ప్రభుత్వానికి వున్నది.

కొలంబో ప్రతిపాదనలపై పార్లమెంటుదే తుది నిర్ణయం

నెహ్రూ వెలడి: చైనా వాటిని పూర్తిగా ఆమోదించి వుండలేదని వ్యాఖ్య: త్రైరాజ్యకృషి ప్రశంస

న్యూఢిల్లీ, జనవరి 14 :

ఈసారి జరుగనున్న పార్లమెంటుసమావేశంలో చైనా-భారత్ సరిహద్దుసంఘర్షణపై కొలంబో రాజ్యాలు చేసిన ప్రతిపాదనలను, వాటిపై తమ అభిప్రాయాలను సభ్యుల పరిశీలనార్థం నివేదించగలమని ప్రధాని శ్రీ నెహ్రూ నిన్న ప్రకటించారు.

కొలంబో రాజ్యాల ప్రతిపాదనలను శ్రద్ధగాను, సుదీర్ఘంగాను భారత్ పరిశీలించగలదని రాయబారం తెచ్చిన శ్రీలంక, సంయుక్త అరబ్ రిపబ్లిక్, ఘనాదేశాల ప్రతినిధులకు తాను విశదం చేసినట్లు వెల్లడించారు. ఈ విషయం అతిముఖ్యమైనదై నందున పార్లమెంటే దైన నిర్ణయం చెయ్యవలసి వుంటుందన్నారు.

"అంతిమ ఫలితం ఎలా వుంటుందో నేను ఇప్పుడే చెప్పలేను. ఎందుచేతనంటే భారత ప్రభుత్వమేకాక చైనా ప్రభుత్వంకూడా ఒక నిర్ణయానికి రావలసి వుంటుంది. చైనా ఆ ప్రతిపాదనలను ఇదమిద్దంగా ఆమోదించి వుండలేదని నా అభిప్రాయం". అని అన్నారు.

ఎర్రకోటలో సింహళం, సంయుక్త అరబ్ రిపబ్లిక్, ఘనాల ప్రతినిధులు శ్రీమతి సిరిమావో బండారనాయకే, శ్రీ ఆలీసబ్రీ, శ్రీ ఒఫోరి అట్టాలకు పౌరసన్మానం జరిగిన సందర్భంలో శ్రీ నెహ్రూ ప్రసంగిస్తూ కొలంబో ప్రతిపాదనలపై తమ అభిప్రాయాలను తెలియపరచి వున్నామని, ఆయన పార్లమెంటు నిర్ణయమే ఖాయమైనదని తెల్పివున్నామని వారికు చ్చారు.

భారత్ తన ప్రాదేశికాధికారాన్ని, కీర్తిగౌరవాలను కాపాడుకోవడానికి కృతనిశ్చయమై వున్నాగౌరవప్రదమైన సమాధానానికిసిద్ధంగా వున్నదని శ్రీ నెహ్రూ విశదం చేశారు. ఆసియా ఆఫ్రికారాజ్యాల శాంతికాంక్షను భారత్ తప్పక గౌరవించగలదన్నారు.

చైనా దురాక్రమణతో భారత్ తటస్థ విధానాన్ని దేశంలో చాలామంది విమర్శించినారని, కాని శ్రీలంక, ఘనా సంయుక్త అరబ్ రిపబ్లిక్ ప్రతినిధులు దాని ఘనతను గుర్తించారని, ఇకముందుకూడా భారత్ దీనినే తు.చ. తప్పక అనుసరించగలదని నొక్కి చెప్పారు.

చైనా భారత్ సంఘర్షణ ఈ ఉపఖండం శాంతికేకాక పెక్కుఆసియా, ఆఫ్రికారాజ్యాలు అనుసరిస్తున్న తటస్థ విధానానికే ముప్పు తెచ్చిపెట్టిందన్నారు.

ముగ్గురు ఆసియా ఆఫ్రికరాజ్య ప్రతినిధులూ తమ తమ ప్రసంగాలలో భారత్ శాంతిప్రియ రాజ్యమని కీర్తించారు. భారత్ అనుసరిస్తున్న తటస్థ విధానాన్ని ప్రశంసించారు.

సిరిమావో ఆశాభావం

శ్రీలంక ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే ప్రసంగిస్తూ తాను, కొలంబో మహానభలో పాల్గొన్న ఆరురాజ్యాల ప్రతినిధులు చైనా, భారత్‌లు రెండూ సుప్రాప్తము. చిత్తశుద్ధి ప్రదర్శించే పక్షంలో వారిరువురి మధ్య శాంతియుత సంప్రతింపులు జరిగి సమన్యగౌరవ ప్రదంగా పరిష్కారం కాగలదని ఆశించినట్లు పేర్కొన్నారు.

"ఆసియాలోని రెండు గొప్ప మతాలకు ఆధ్యాత్మిక నిలయం భారతదేశం. అంతేకాక సృష్టినుంచి ఆసియా ప్రాంత ప్రజలజీవిత సంస్కృతులను తీర్చి దిద్దింది కూడా భరతఖండమే" అని ఆమె అన్నారు.

నెహ్రూకు సబ్రీజోహార్లు

సంయుక్త అరబ్ రిపబ్లిక్ ప్రధాని శ్రీ ఆలీసబ్రీ అంతర్జాతీయ వ్యవహారాలలో తటస్థ రాజ్యాల పాత్రగురించి ప్రసంగిస్తూ ప్రపంచ వివాదాల పరిష్కారంలో తమ కృషివల్ల ఎల్లప్పుడూ విజయవంతయా ఫలదాయకమూ అయిన దన్నారు. ఆసియాలోని రెండు రాజ్యాల మధ్యనే వివాద మేర్పడినప్పుడు ఇని చురుకుగా పనిచేయక తప్పదన్నారు.

శ్రీనెహ్రూకు శాంతి చిహ్నంగా అభివర్ణిస్తూ, ఆయన ఆధునిక చరిత్ర సృష్టికర్తఅని, ఈ యుగంలో సృజనాత్మక శక్తికల మేధావిఅని ప్రశంసించారు.

ప్రస్తుత క్లిష్టపరిస్థితి నైతికశక్తి ప్రదర్శించి తమ సిద్ధాంతాలు నవ్యమైనవని భారత్ చూపిందన్నారు.

ఘనామంత్రి శ్రీ ఒఫోరీ అట్టా మాట్లాడుతూచిరకాలంగా శాంతి కాంక్షిస్తున్న ప్రముఖ రాజ్యాలలోఒకటి భారత్ అయిపున్నందున తాము ఈవివాద పరిష్కారంలో చురుకుగా పనిచెయ్యడానికి ఆసక్తి కలిగిందని చెప్పారు.

విదేశీయుల పెత్తనం ఎదిరించడంలోను, సామ్రాజ్య తత్వం నిర్మూలించడంలోను భారత్‌చూపిన బాటను ఆఫ్రికాప్రజలు ఆదర్శమార్గంగా తీసుకొన్నారని వెల్లడించారు. బాండుంగ్ సిద్ధాంత రచనలో భారత పాత్రను కొనియాడారు.

తటస్థవిధాన కర్తలుగా భారతీయులు నిఖిల ప్రపంచంలో కొనియాడబడుతున్నారని ఘనాప్రజలు నేటికీ ఆ విధానాన్నే అంటిపెట్టుకొని వున్నారని చెప్పారు.

ఢిల్లీమేయర్ శ్రీ నూర్ ఉద్దిన్ అహమ్మద్ అతిథులకు స్వాగతంచెబుతూ భారత్‌పై చైనాజరిపిన ఘోర దురాక్రమణ భారత భద్రతకేకాక తటస్థ విధానానికి శాంతియుత సహజీవనానికి, ప్రపంచశాంతికే ముప్పుతెచ్చి పెట్టిందన్నారు.

ఢిల్లీపౌరులు అభిమాన చిహ్నంగా చేతిలో తయారుచేసిన సుందరవస్త్రమును నాయకత్రయానికి మేయర్ బహూకరించారు.

తూర్పు పాకిస్తాన్‌లో 2 వారాలుగా అరెస్టులు

రంగపూర్‌లో ఘర్షణ: 29 మందికిగాయాలు: 28 అరెస్టు

ఢాక్కా, జనవరి 14 : తూర్పు పాకిస్తాన్‌లో రంగపూర్ అనే పట్టణంలో కొన్ని ప్రాంతాలో 144 వ సెక్షను విధింపబడింది. అంతకుముందు ఈ పట్టణంలో ఇరు వర్గాల వారు సంఘర్షణ పడటం పోలీసులు కల్పించుకొనడం, అందులో మొత్తం 29 మంది కి పైగా దెబ్బలు తగలటం మొదలైన సంఘటనలు జరిగాయి.

ఈ గాయపడిన వారిలో ఇద్దరు పోలీసులు; 18 మంది విద్యార్థులు, ఈ విద్యార్థులలో 4 గురు పరిస్థితి ప్రమాదకరంగా వుంది.

ఈ సందర్భంలో ఇద్దరు విద్యార్థులను అరెస్టుచేశారు. పట్టణంలో అన్ని చోట్ల గట్టి పోలీసు బందోబస్తు చేశారు.

జరిగిన రెండు వారాలుగా పాకిస్తాన్ ప్రజా రక్షణ చట్టంక్రింద రాజకీయ నేతలను, జర్నలిస్టులను, విద్యార్థులను అరెస్టుచేస్తూ వచ్చారు. ఇట్లా ఇంతవరకు 27 మందిని అరెస్టుచేశారు. ఇందులో నల్గురిని, నౌగాంగ్‌లో అరెస్టుచేశారు.

నిన్నగూడా రంగ్‌పూర్ పట్టణంలో అల్లరులు జరిగాయి. రాష్ట్రగవర్నర్ శ్రీ అబ్దుల్ మోహన్ ఖాన్ ఇక్కడికు వచ్చిన సందర్భంలో విద్యార్థులు నల్లజెండాల ప్రదర్శనం చేశారు. ఆ సందర్భంలో ఇరు వర్గాలవారికి ఘర్షణజరిగి, అందులో 29 దాకా క్షతగాత్రులయినారు. పోలీసులు తర్వాత లాఠీచార్జీ చేశారు. దానితో లాఠీరువ్వటం ప్రారంభమైంది.

ప్రకటన

వ్యాపారంలో, ఆంధ్ర ఖదేశ్‌లో అగ్రశ్రేణి అందుకున్న

"శ్రీ రామదాస్ మోటార్ ట్రాన్సుపోర్టు ప్రైవేట్ లిమిటెడ్"

వారిచే తయారుకాబడిన

"జెటార్", "ఫెర్గూసన్" ట్రాక్టర్లకు సరిపడు కీడినా దమ్ము సెట్లు (పేడి కిస్కు హోలో), లెవలింగు బ్లేడ్లు, కేజీ వీల్సు మొదలగు వ్యవసాయ పరికరాలు క్రింది అడ్రసువారిపద్ద ఎల్లప్పుడూ లభించును. కావలసినవారు దమ్ము సెట్లకు ముందుగానే అడ్వాన్సు పంపి, రిజర్వు చేసుకొనవలసినదిగా కోరుచున్నాము.

—: వివరములకు :—

సేల్సు మేనేజరు.

శ్రీ భాస్కర ఆటోమోబైల్సు & జనరల్ ఏజన్సీస్

"శ్రీరామదాస్ బిల్డింగ్సు", పోస్టు బాక్సు నెం. 42, కాకినాడ.

ప్రతిష్ఠకు భంగంలేకుండా శాంతి పరిరక్షణకు అవసరమయ్యే చర్యలు

భారత్‌కు పశ్చిమ జర్మనీ సహాయం

బాన్‌లో మంతనాలు: మరో 1070 లక్షల మార్కులు ఇవ్వవచ్చు

బాన్, జనవరి 14: భారత్ తృతీయ ప్రణాళికకు పశ్చిమ జర్మనీ సహాయాన్ని గురించి నేడు ఇక్కడ మంతనాలు ప్రారంభమైనాయి. ఇవి 3, 4 రోజులు జరగవచ్చునని తెలుస్తున్నది.

ఈ సమాలోచనలలో భారతదేశం తరఫున శ్రీ కె. బి. వాన్ పాల్గొంటున్నారు.

ఇప్పుడు ఈ ప్రణాళికకు జర్మనీ ఇచ్చే సహాయం ఎంతో ఇంకా తేలలేదు. కాని అభిజ్ఞులు మాత్రం ఈ మొత్తం 1070 లక్షల మార్కులుగా వుండవచ్చునని అనుకుంటున్నారు.

ఇంతవరకు జరిగిన ఒప్పందాలను పురస్కరించుకొని పశ్చిమ జర్మన్ భారత్‌కు 4700 లక్షలమార్కు సహాయం ఇవ్వడానికి ఆమోదించి వుంది.

సాపూద్‌కు పాక్‌నుంచి అమెరికా ఆయుధాలు

ఆలీసబ్రీ ఆరోపణ

న్యూఢిల్లీ, జనవరి 14: యెమెన్ రిపబ్లిక్‌కీద యుద్ధానికిగాను పాకిస్తాన్ సౌదీఅరేబియాకు అమెరికారకం అయుధాలను సరఫరా చేస్తున్నట్లు అరబ్‌రిపబ్లిక్ ప్రధాని శ్రీ అలీ సబ్రీ నిన్న ఇచ్చట నొక్కిచెప్పారు.

'పాకిస్తాన్ చేస్తున్న ఈ సహాయాన్ని గురించిన సమాచారాన్ని మేము మా మార్గాల ద్వారా సంపాయించాము. మా యీ ఆరోపణను పాకిస్తాన్ ఇంతవరకు తిరస్కరించలేదు. నిజానికి ఈ ఆయుధాల సరఫరా ఇప్పటికి చాలా కాలంగా సాగుతోంది" అని గూడా ఆయన చెప్పారు.

ఈ ఆయుధాలు ఏవిధంగా, ఎన్ని సరఫరా అయిందిగూడా తమకు తెలుసునని, ఈ ఆయుధాలను సౌదీఅరేబియా యెమెన్‌తో సరిపడ్డ యుద్ధంలో ప్రయోగించిందనిగూడా శ్రీసబ్రీ వెల్లడిచేశారు.

ఈ సరఫరా అవుతున్నని పాకిస్తాన్ ఆయుధాలు, అమెరికా ఆయుధాలా అని అడగ్గా "పాకిస్తాన్ ఆయుధాలు నిర్మిస్తున్నట్లు మాకు తెలియదు. ఈ అయుధాలు అమెరికన్ రకాలు" అని ఆయన సమాధానం చెప్పారు.

కొలంబో సభ ప్రతినిధివర్గాలకు ప్రదాని నెహ్రూ సృష్టీకరణ: సమష్టిప్రకటనలో వెల్లడి

న్యూఢిల్లీ, జనవరి 14

భారత్ తన గౌరవప్రతిష్ఠలకు భంగముకలిగనివిధంగా శాంతిపరిరక్షణకు అవసరమయ్యే చర్యలు తీసుకునేందుకు సర్వసంసిద్ధంగా వున్నదని ప్రధాని శ్రీ నెహ్రూ కొలంబోసమావేశ ప్రతినిధులకు చెప్పారని నిన్న, సమష్టిప్రకటన వెలువడినది.

కొలంబో సమావేశ ప్రతిపాదనలను వాటి విషయంలో యివ్వబడిన వివరణలను వచ్చే సమావేశంలో పార్లమెంటు ముందుంచుతామని, పార్లమెంటు పరిశీలించిన తరువాత భారత్ తుది అభిప్రాయము తెలియజేస్తామని ప్రధాని శ్రీ నెహ్రూ కొలంబోసమావేశ ప్రతినిధులకు తెలియజేశారు.

కొలంబో సమావేశ ప్రతినిధులకు ప్రధాని శ్రీ నెహ్రూకు మధ్య సంప్రతింపులు ముగిశాక సైసంయుక్త ప్రకటన చేయబడినది.

భారత-చైనా సంఘర్షణ నివారణకు కొలంబో సమావేశరాజ్యాలు చొరవ తీసుకున్నందుకు భారత ప్రభుత్వం హర్షిస్తున్నదనికూడా ప్రధాని నెహ్రూ చెప్పారని సంయుక్త ప్రకటనలో పేర్కొనబడినది.

సమష్టి ప్రకటన పూర్తిపాఠము

శాంతియుత సంప్రతింపులు, చర్చలద్వారా భారత్‌చైనా వివాదాల పరిష్కారానికి ప్రభుత్వపరంగా ఉభయదేశాల మధ్య ఘర్షణలు నిలిచిపోయేట్లు చూడటానికి ప్రాతిపదికను కుదిర్చేందుకు 6 తటస్థరాజ్యాల కొలంబో సమావేశముచేసిన ప్రతిపాదనలను వివరించేందుకు సింహళప్రధానిగా॥ సిరిమావో ఆర్. డి. బండారనాయకే 1963 జనవరి 10 నుండి 14 వ తేదీవరకు ఢిల్లీని సందర్శించారు, వారి వెంట రక్షణ విదేశీవ్యవహారాల శాఖపార్లమెంటరీ కార్యదర్శి, పోర్టుఫోలియోలేని మంత్రి అయిన గా॥ ఫెలిక్స్ ఆర్. డియాస్ బండారనాయకే కూడా వున్నారు. కొలంబో సమావేశ ప్రతిపాదనలను భారత ప్రభుత్వానికి వివరించడంలో సింహళ ప్రధానికి సహాయపడే నిమిత్తము దక్ష అరబ్ రిపబ్లిక్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ ఆలీ సబ్రీ (అరబ్ రిపబ్లిక్ ప్రతినిధివర్గం నాయకుడు), ఘనా న్యాయశాఖ మంత్రి, ఘనా ప్రతినిధివర్గ నాయకుడు అయిన శ్రీ కె. ఎ. ఒఫోరీ అట్టాగార్లు కూడా యిక్కడకువచ్చి సింహళ ప్రధానిని కలుసుకున్నారు. శ్రీ అలీ సబ్రీవెంట విదేశీ వ్యవహారాలశాఖలో మంత్రి శ్రీ ముస్తాఫా కమాల్ మార్టాగీ, శ్రీ ఒఫోరీ అట్టా వెంట విదేశీ వ్యవహారాలశాఖ ఉపమంత్రి శ్రీ ఎ. కె. ఏస్లాంపూ గూడా వచ్చారు.

నిబేధాల శాంతియుత పరిష్కారానికి సాధ్యమైన మార్గాల నన్నిటిని అన్వేషించేందుకు భారత్ ప్రభుత్వము దృఢమైన విధానాన్ని అవలంబిస్తున్నది, శాంతికి, శాంతియుత పద్ధతులకు అంకితమై వున్నది, తదనుగుణంగానే, కొలంబో సమావేశ ప్రతినిధులుగావచ్చిన యీ ప్రముఖులకు భారత ప్రభుత్వము స్వాగతం చెప్పింది. కొలంబో సమావేశ ప్రతిపాదనలను వివరించేందుకు ఢిల్లీకి వచ్చినందుకు కృతజ్ఞతను వెల్లడించినది.

జనవరి 12; 13 తేదీలలో కొలంబో సమావేశ ప్రతిపాదనంపై భారత ప్రధాని శ్రీ నెహ్రూ, ప్రధాని సహచరులు కొలంబో సమావేశ ప్రతినిధులతో వివరంగా చర్చలు జరిపారు. భారత్, తన గౌరవ ప్రతిష్ఠలకు భంగముకానివిధంగా, శాంతి పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకునేందుకు సర్వసంసిద్ధంగావున్నదని ప్రధాని శ్రీ నెహ్రూ ఢిల్లీకి వచ్చిన ప్రతినిధివర్గాల నాయకులకు తెలియజేశారు. కొలంబోసమావేశ ప్రతిపాదనల విషయంలో కోరినవాటికి వివరణలిచ్చినందుకు, ఈవచ్చిన మూడు ప్రతినిధివర్గాల నాయకులకు భారతప్రభుత్వ సంతసాన్ని ప్రధాని తెలియజేశారు.

కొలంబో సమావేశ దేశాలు తీసుకున్న చొరవకు భారతప్రభుత్వం హర్షించిందని కొలంబో సమావేశ ప్రతిపాదనలు, వాటివిషయంలో ఇవ్వబడిన వివరణలు వచ్చే భారత పార్లమెంటు సమావేశం ముందుంచబడుతవని, పార్లమెంటు పరిశీలించినతరువాత కొలంబోసమావేశ ప్రతిపాదనలపట్ల భారత్ తన తుదిఅభిప్రాయాన్ని తెలియజేస్తుందని ప్రధాని శ్రీ నెహ్రూ ఢిల్లీకి వచ్చిన ప్రతినిధివర్గాల నాయకులకు తెలియజేశారు.

విశ్వవిద్యాలయ మహిళల సంఘం ఢిల్లీశాఖ ఆధ్వర్యాన ఏర్పాటైన సన్మాన సభలో ప్రసంగిస్తూతూయూ, "కొలంబోసమావేశంలోపాల్గొన్న ఇతరులూ చేస్తున్న కృషి ఫలితంగా, ఆశాంతియుత సమాలోచనల ద్వారా సరిపడ్డ వివాదాన్ని పరిష్కరించుకునేందుకు భారత-చైనా దేశాలు సమావేశం కాగలవని" ఆశిస్తున్నట్లు శ్రీమతి బండారనాయకే తెలియజేశారు.

అంతకుముందు విదేశీవ్యవహారాల శాఖ సహాయమంత్రి శ్రీమతి లక్ష్మీసిన్ సింహళ ప్రధానికి స్వాగతం చెబుతూ, శ్రీమతి బండారనాయకే సాగిస్తున్న దౌత్యం విలువను నానాటికి హెచ్చుమంది అవగతం చేసుకుంటున్నారని తెల్పారు.

శ్రీశైలంలో తిరుపతి దేవస్థానం సత్రం

ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం: శ్రీశైలంప్రాజెక్టుకు దేవుని అనుమతి అయినట్లు వెలడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 15 :

శ్రీశైలము ఒక మహానగరముగా విలసిల్లాలని శ్రీ మల్లికార్జునిని అజ్ఞ అయిందనీ, శ్రీశైలంప్రాజెక్టుకు ప్రభుత్వ అనుమతి ముందువెనుక అయినా శ్రీ మల్లికార్జునిని అనుమతి అయిందని, శ్రీశైలము గొప్ప యాత్రాకేంద్రముగా వృద్ధిపొందగలదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి శనివారము శ్రీశైలంలో తిరుపతి దేవస్థానంసత్రానికి ప్రారంభోత్సవం చేస్తూ చెప్పారు.

ఈ భవనానికి పూర్వ రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ పునాదివేశారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు.

తిరుపతి దేవస్థానము కార్యనిర్వాహకఉద్యోగి శ్రీ చెరికాని అన్నారావు స్వాగతము కూర్చారు. శ్రీశైలం, భద్రాచలం, కాళహస్తి క్షేత్రాలలో తిరుపతి దేవస్థానము యాత్రికులకోసము సత్రాలు కట్టుతోందని శ్రీశైలం సత్రానికి ముఖ్యమంత్రి ప్రారంభోత్సవము చేయడము ముదావహమని, ప్రధాన క్షేత్రాలలో తిరుపతి దేవస్థానము సత్రాలు కట్టి సమాచారకేంద్రాలు స్థాపించ సంకల్పించిందని విన్నవించారు. ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి శ్రీశైలములో యాత్రికులకు సౌకర్యాలు క్రమక్రమంగా వృద్ధి అవుతున్నాయని శ్రీశైలం మళ్లీ ఒక గొప్ప వెలుగు వెలగగలదని అన్నారు.

కృతి స్వీకారం

అనంతరము దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీ పైడి లక్ష్మయ్య రచించిన మల్లికార్జునమహాత్మ్యము లేక హేమారెడ్డి మల్లమ్మ అనే నాటకాన్ని శ్రీ భ్రమరాంబా మల్లికార్జునులకు అంకితము చేసి ముఖ్యమంత్రికి కృతినిచ్చారు. భ్రమరాంబ మల్లికార్జునులపై వ్రాసిన పద్యాలు, ముఖ్యమంత్రిపై వ్రాసిన పద్యాలు శ్రీలక్ష్మయ్య చదివి శ్రీశైల క్షేత్రము విశదంగా వృద్ధిపొందినదీ, ఇంకా ఏవిధముగా వృద్ధికావలసిందీ చెప్పారు.

ఎడిటర్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బ్రహ్మయ్య కమిషనర్, కవి పండితులని వారు రచించిన గ్రంథము బాగున్నదని ప్రశంసించారు. ఆస్థానకవి శ్రీ కాశీ కృష్ణమాచార్య కమిషనర్‌కు ఆశీర్వచనమంత్రాలు సమర్పించారు.

ముఖ్యమంత్రి, కమిషనర్ చేసిన కృషిని హర్షించారు. ఒక్కొక్క క్షేత్రము ఒక్కొక్కరి వల్ల లేక కొందరి కృషివల్ల వెలుగులోకి వస్తూ వుంటుందని, శ్రీశైలము మళ్లీ ఒక గొప్ప వెలుగులోకి రావాలన్నది ఆ మల్లికార్జుని ఆజ్ఞ అని అందువల్ల మీరందరూ నిమిత్తమాత్రులని చెప్పారు.

ముఖ్యమంత్రి, దేవాలయంలో అర్చనాదులు జరిపిన తరువాత వారికి ఆలయ మర్యాదలతో శేషవస్త్రము సమర్పించబడింది. వారికి దేవస్థానము కమిషనర్ శ్రీ పైడి లక్ష్మయ్య, కార్యనిర్వాహక ఉద్యోగి శ్రీ పి. సీతారామయ్య స్వాగతము ఇచ్చారు. ఆలయములో జరుగుతున్న శిల్పకళాపరిషత్‌వారు ప్రదర్శించగా చూశారు.



4-16.4 బిహెచ్‌పి

(హాకర్ సిడ్లీ ఇండస్ట్రీస్ లిమిటెడ్. ఇంగ్లండు వారి పద్ధతుంపొందిన పైపెట్టర్

పెట్టర్ డిజైన్

ఇండియన్ నేషనల్ డీసెల్ ఇంజన్ కం. లి.,

సి-61 ఎ. నమ్కుల్ గార్డెన్ రీవ్ రోడ్. కలకత్తా. 43.

ప్రాంతీయ డీలర్లు: మెసర్స్ ప్రీమియర్ ఏజన్సీస్, 'దుర్గాభవన్' 141. రాజ్ పతి రోడ్, సికిందరాబాద్—దక్కన్ (ఇండియా).



కుటుంబం అంతటికీ ఉపకరించే సముచితమైన సబ్బు

మార్గో సబ్బు



అతి నాజూకుగా, రమ్యమైన వాసనతో ఈ సబ్బు స్త్రీలకు, పిల్లలకు అతి మృదువుగా వుండి చర్మాన్ని పరిపోషించడంలో సాటిలేనిది. శుద్ధిచేసిన వేనమానెతో తయారుచేసి, సుగంధ పరిమళాంతో మేళవించబడిన ఈసబ్బు చర్మవ్యాధు లన్నింటినీ నివారించి, శక్తినానికి వన్నె లుతేవడంలో ప్రసిద్ధికెక్కినది.

ది కలకత్తా కెమికల్ కంపెనీ లిమిటెడ్, కలకత్తా.

దక్షిణ ఇండియా ఆఫీసు: 5/149, బ్రాడ్వే. మద్రాసు-1.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్

టెండరు నోటీసు

ఈ క్రింద వివరించిన పనికి వేరు వేరు కవర్లలో సీలుచేసిన టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీరు, ఎ పి ఎస్-ఆర్ టి సి, ముషీరాబాద్, హైదరాబాద్, వారిచే వారి ఆఫీసునందు 7-2-1963 వ తేది సా॥ 3 గంటలవరకు పి. డబ్ల్యు. డి., హైవేస్, రైల్వే, మునిసిపాలిటీసులందు రిజిస్టరైయున్న కంట్రాక్టర్లవద్దనుండి అందుకొనబడి, అదే దినము సా॥ 3-30 గంటలకు తెరువబడును.

వ. నెం.	పనిపేరు	కాంట్రాక్టు నమూనా	టెండరు షెడ్యూలు ఖరీదు	ఎర్నెస్టు సొమ్ము డిపాజిటు రూపం	టెండరు షెడ్యూలు జారీకి ప్రారంభ తేది
			రు.	రు.	
1.	కర్నూలువద్ద ఇన్స్‌పెక్టింగు ఆఫీసర్లకు విశ్రాంతి గదులతో డిపో ఆఫ

గంటల పంచాంగం

శ్రీ శుభకృత్తు సం॥ పౌష మాస షష్ఠి 1963 సం॥ జనవరి 16 బుధవారం బు॥ షష్ఠి వ. 10-18; హస్త తె. 9-9; వర్జ్యం వ. 11-41 ల 1-29 కు.

బా॥ సప్తమి జనవరి 17 గురువారం గు॥ సప్తమి వ. 12 48; చిత్త పూర్తి. వర్జ్యం వ. 2 8 ల 3-56 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మపథము కేశవా.
(మహాభారతము)

శ్రీ శుభకృత్తు సం॥ పౌష మాస షష్ఠి
బుధవారం

ఢిల్లీ చర్చలు

కొలంబో రాజ్యాల దూతలు శ్రీమతి సిరిమావో, శ్రీయుతులు ఆలీ సబ్రీ ఒఫారి అట్టాలు న్యూఢిల్లీలో రెండు రోజుల పాటు భారతప్రధాని నెహ్రూతోనూ, తదితర ముఖ్యులతోనూ జరిపిన చర్చలు పర్యవసానమిది అని చెప్పకోడానికి వీలు వేకుండా పరిసమాప్తమైనాయి. అనంతరం వెలువడిన అధికార ప్రకటనలో కూడా ఫలానా విషయాలు చర్చించినట్లుగాని, వాటికి భారత ప్రభుత్వం ఫలానా విధమైన జవాబు లిచ్చినట్లుగాని లేకపోవడం బట్టి కొలంబో దూతలు వచ్చినపని ఎంతవరకు నెరవేరిందో చెప్పలేము. అయితే భారత ప్రభుత్వం తన సందేహాలకు కొలంబో ప్రతినిధులు ఇచ్చిన సమాధానాలపట్ల హర్షం వెల్లడించినట్లు ఈ ప్రకటనలో పేర్కొనడంవల్ల, భారత వాదం కొలంబో రాజ్యాలకు అర్థమైందని, వారి ప్రయత్నం ఫలోన్ముఖమయ్యే అవకాశంఉన్నదని అనుకోవచ్చు.

కొలంబో ప్రతిపాదనలను ఆమోదించినట్లుగాని లేదా తిరస్కరించినట్లుగాని ఇదమిత్థంగా భారత ప్రభుత్వం చెప్పలేదంటే అందుకు రెండు కారణాలున్నాయి. ఒకటి: ఆత్మగౌరవానికి భంగంలేనివిధంగా తన కనీస కోర్కెలను ముందు కొలంబో రాజ్యాలచేత ఒప్పించాలి. ఢిల్లీ చర్చలలో ఇది సాధ్యమైనట్లే కన్పిస్తోంది. రెండు: కొలంబో రాజ్యాలు ఒప్పుకొన్నవాటిని చైనా చేత ఆమోదింపచేయాలి. ఘనా న్యాయశాఖ మంత్రి శ్రీ అట్టా ఇప్పుడు ఈ పనిమీదనే పెకింగ్ వెడుతున్నారు. ఈ కనీస కోర్కెలకు పెకింగ్ కూడా సమ్మతించినట్లయితే భారత ప్రభుత్వం సులభంగా ఒక నిర్ణయానికి రావీలవుతుంది. తమ నిర్ణయానికి తిరుగులేని చైనా నాయకులే స్పష్టమైన సుముఖభావం ప్రదర్శించడం తప్ప, ఖచ్చితమైన నిర్ణయాన్ని వెల్లడించలేకపోయినప్పుడు, ప్రజాస్వామ్య వ్యవస్థ కలిగి, తను చేసే ప్రతి పనికీ ప్రజలకు సంజాయిషీ చెప్పకోవలసిన భారత ప్రభుత్వం కొలంబో ప్రతిపాదనలపై అవునుకాదుఅన్నశక్తిలో వెంటనే ఒక జవాబు ఇవ్వలేదంటే అర్థం చేసుకోవచ్చు. అదిగాక పార్లమెంటు వారం రోజులలో సమావేశం కాబోతున్నది. దేశమంతటికీ అత్యంత ప్రధానమైన సమస్యగా బట్టి అన్నివర్గాలకు ప్రాతినిధ్యం వహించే పార్లమెంటు అభిప్రాయంకూడా తెలుసుకుని అందరికీ ఆమోదయోగ్యంగా ఉండే నిర్ణయానికి రావాలని ప్రభుత్వం నిశ్చయించుకోవడం చాలా సమంజసమైనపని.

అసలు ఈ ప్రతిపాదనలను పార్లమెంటుకు ప్రభుత్వం ప్రతిపాదిస్తున్నదంటే, ఇవి భారత ప్రయోజనాలకు పూర్తిగా హానికరమైనవిగావని, క్షుణ్ణంగా పరిశీలించదగినవని కొలంబో రాజ్యాల శాంతిదౌత్యం ఎదో విధంగా ఫలప్రదం చేయడం అవసరమని అనిపిస్తున్నది. ఈ ప్రతిపాదనలలో ఉన్న అంశాలేమిటో ఇప్పటికీ అధికారికంగా తెలియలేదు. అనధికారికంగా తెలిసినంతమటుకు, ఈశాన్య సరిహద్దు ప్రాంతంలో మెక్‌మాహన్ రేఖవరకూ మన భూభాగాన్ని మనం పునరాక్రమించుకొని సైనిక చౌకీలను పెట్టకోడానికి కూడా వీలుంటుంది. ధోలాలోంగ్జూ స్థావరాలను ఏ పక్షమూ ఆక్రమించుకోకుండా వాటివిషయం చర్చల ద్వారా తేల్చుకోవచ్చు. ఇక లడక్‌లో చైనా సైన్యాలు ఇప్పుడు తామాక్రమించుకున్న ప్రాంతంనుండి 20 కిలో మీటర్లు వెనుకకు తగ్గుతాయని అలా తగ్గడంవల్ల చైనా సేనలు భారత ప్రభుత్వం కనీసమరతుగా కోరిన 1962 సెప్టెంబర్ 7 వ తేదీ స్థావరాలకు వెళ్లినట్లవుతుందని, భారత సేనలు ఇప్పుడున్న చోట నుండి వెనుకకు తగ్గనవసరం లేకపోగా చైనా ఖాళీ చేసిన ప్రాంతంలో సివిల్ చౌకీలు నెలకొల్పుకోవచ్చని కొలంబో ప్రతినిధులు వివరించినట్లు తెలిసింది. ఈ ప్రతిపాదనలను మనం ఆమోదించినట్లయితే పర్యవసానం నీఫాలో ధోలా లోంగ్జూలు మనక్రిందకు వెంటనే రావు. లడక్‌లో కోల్పోయిన 48 సైనిక చౌకీలు నెలకొల్పుకునేవీలు లేక, శత్రువు ఖాళీచేసిన ప్రాంతం దాదాపు అరక్షితంగానే ఉంటుంది.

అయితే, పాత దురాక్రమణ సంగతి అలాఉంచి కొత్త దురాదురాక్రమణ అయినా ఖాళీ చేస్తే చర్చలకు సిద్ధమని మనం చెప్పి ఉన్నందున నీఫాను పూర్తిగాను, లడక్‌లో కొత్తగా ఆక్రమించుకున్న 2500 మైళ్ళ ప్రాంతాన్ని శత్రువు ఖాళీచేయబోతున్నందున కొలంబో ప్రతిపాదనలను పార్లమెంటు ఆమోదించడానికి అభ్యంతరమేమీ ఉండకపోవచ్చు. కొలంబో ప్రతిపాదనలలో మెలికలు ఇంకా ఏమైనా ఉన్నవేమో, వచ్చేవారం పార్లమెంటులో ప్రభుత్వం తరఫున చేసే ప్రకటనలోగాని తెలియరావు.

ఇప్పుడీ ప్రతిపాదనలను పార్లమెంటు, ప్రభుత్వం ఆమోదించినంత మాత్రాన, చైనాతో వివాదం ఇక తీరిపోవచ్చన్న భ్రమలో పడరాదులడక్‌లో పాత దురాక్రమణకు చెందిన 12 వేల చదరపుమైళ్ల భూభాగం ఇంకా చైనా అధీనంలోనే ఉన్నది. అదికూడా శత్రు విముక్తమైనప్పుడుగాని వివాదం తేలిపోయినట్లు ఎంచలేం. ఇది ఏవిధంగా తేలిపోతుందో, ఎంత త్వరలో సాధ్యమవుతుందో ఎవరూ చెప్పలేరు.

చైనాతో సంప్రతింపులు ఒకపట్టున తేలేవికావు. కొరియా ఇండోచైనా సమస్యలపై ఏళ్లతరబడిసాగినచర్చలతీరు మనకుఅనుభవైక వేద్యమే తనకు ప్రత్యక్ష ప్రయోజనంలేని సమస్యలనే దీర్ఘకాలం కొనసాగించకలిగిన చైనా స్వార్థిలా భంకన్నా సరిహద్దు వివాదాన్ని త్వరలో ఒక కొలిక్కి రానిస్తుం

అనంతపురం జిల్లాలో 6½ లక్షలకు పైగా వసూలు

రక్షణ నిధికి రు 301292 లు ముఖ్యమంత్రికి సమర్పణ

(స్వకీయ విలేఖరి) అనంతపురం, జనవరి 11

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డికి దేశరక్షణ నిధికిగాను, రు 301292 లను అనంతపురంజిల్లా ప్రజల తరఫున మొన్న యిక్కడ జరిగిన బహిరంగసభలో జిల్లా కలెక్టరు శ్రీ ఎం. ఎం హాక్ సమర్పించారు.

ముఖ్యమంత్రి వెంట ఇరిగేషన్ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగార్లు వచ్చారు.

15 దినముల క్రింద గవర్నరుగారికి 2 లక్షల 28 వేలు సమర్పించారు. జిల్లాకు కేటాయించిన పది లక్షలలో 6½ లక్షలు పైబడి వసూలైనవి. జనవరి 26 వ తేదీలోపల మిగతా మొత్తము కూడా వసూలు చేసి ఇవ్వగలమని కలెక్టరుగారు చెప్పారు.

జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ జె. సి. నాగిరెడ్డి అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య స్వాతంత్ర్యసమరము, రాష్ట్ర నిర్మాణములలో ఈ జిల్లా అగ్రస్థానమున నుండినదనియు, నేడు చైనా మన అభివృద్ధిని చూచి ఓర్వలేక మనపై దూకినదనియు, ప్రజలు ఐక్యముతో పోరి వారిని తరుమగొట్టవలెనని ఉద్బోధించారు.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ శ్రీ సంజీవరెడ్డిగారి జన్మస్థానమైన యీ జిల్లా క్షామములకు గురియగుచున్నప్పుడు అవతకాలంలో ఎగువ కాలువ పూర్తియై డెల్టా ప్రాంతములలో తులతూగగలదని ఆశించుచున్నా మన్నారు. ఉపన్యాసముల కంటె ప్రస్తుతము అధికోత్పత్తికి పూనుకొని యువకులు సైన్యములో చేరి, ధనసహాయం మెయిర్పి అన్నివిధముల ప్రభుత్వాన్ని బలపరచవలెనని కోరారు.

జిల్లా రక్షణ నిధి సంఘాధ్యక్షుడు, జిల్లా కలెక్టరు అయిన శ్రీ ఎం. ఎం. హాక్ అయా సమితులు మునిసిపాలిటీలలోని కమిటీలు ఇప్పటికి ఆరు లక్షలు వసూలుచేసి తమ ధర్మము నిర్వర్తించినవనియు, రిపబ్లిక్ దినోత్సవము నాటికి పది లక్షలు పూర్తిచేయగలమని తెల్పుచు దాతలకు కృతజ్ఞతను వెల్లడించారు. రాయదుర్గం, కణేకల్లు సమితులు 30 వేలు అచటి బహిరంగ సభలో సమర్పిస్తా నన్నారు.

"ముఖ్యమంత్రి మాట్లాడుచూ ఈ జిల్లాలోని ప్రాజెక్టుల పని గమనించుటే తమ పర్యటనోద్దేశ మగుటచే ఇరిగేషన్ మంత్రితోగూడ వచ్చితిమనియు, కోట్లు ఖర్చుపెట్టి కట్టించిన ఈ చిన్న ప్రాజెక్టులు ఎక్కువ ఉపయోగపడుచుండలేదని అభిప్రాయము గల్గుటచే బావులు త్రవ్వించి విద్యుచ్ఛక్తి సమకూర్చు చేయుటకు మంచిదేమోననిపించుచున్నదన్నారు. స్వరాజ్యము వచ్చి 15 సంవత్సరాలైనా ప్రజాస్వామ్యమునకు కష్టములు తీరలేదు కాబట్టి దాన్ని సురాజ్యంగా నిరూపించుట తమ ధ్యేయమనియు, ఎగువ కాల్వ పూర్తియై పేదవారికి స్వరాజ్యమంటే అర్థమగుకాలము సమీపించుచున్నదని భావించుచున్నామని, నెహ్రూ అందుకే పలుమారు పేద పేదలనముపై యుద్ధము చేయవలెనని అనుచుండురని చెప్పారు. ఆయన ఇంకా ఇలా అన్నారు.

"దేశరక్షణ నిధికి ఆంధ్రదేశములో 3½ కోట్లు వసూలుచేయ సంకల్పించి బిల్లాలలో పర్యటిస్తున్నాను. ఎక్కడ చూచినా బీదవారు, మధ్యతరగతివారే శక్త్యానుసారమిచ్చుచున్నారు. లక్షల ఆస్తి గలవారు వెయ్యి, అయిదువార్లు ఇస్తే అది నిరాకరించుట మంచిదని నా అభిప్రాయము. దేశం దురాక్రమణకు గురియైతే వారి వారి ఆస్తులేమవుతాయి. బీదవారు చూపిన ఔదార్యము వీరిలో మృగ్యమైనది కాబట్టి ప్రజాస్వామిక సిద్ధాంతరీత్యా ఏదైనా ఒక చట్టం చేసి వీరి నుండి వసూలుచేస్తే, బాగుంటుందేమో నని పిస్తుంది. మన దేశం అభివృద్ధి చెందుతూ ఉంటే వోర్వలేక చైనా మనపై విజృంభించినది. కొంత ప్రదేశము ఆక్రమించుకొన్నది. కారణము—వారు యుద్ధములో ఆరితేరిన వారు, నవీన ఆయుధ పరికరములు గలవు. తరిబీదైన సైన్యం గందు, మనము శాంతిప్రియులమై అర్థికాభివృద్ధిపై దృష్టి యుంచి సైనిక బలము పెంపొందించు విషయమై నిర్లక్ష్యము చేసితిమి. దేశములో అనేక పార్టీలు ప్రబలియుండినవి. ఈ యదను చూచుకొని, మన బలహీనతను గుర్తించి చైనా మనపై పడినది. మన కిది యొక అవమానకరమగు విషయము. ఏ కారణములవల్లనో ప్రస్తుతము యుద్ధము నిలిపివేయబడినది. కాబట్టి దేశరక్షణకు మనము సర్వసిద్ధులగావలెను. సుశిక్షితమగు సైన్యము నవీన ఆయుధములు, ఆహార సమృద్ధి మన కూర్చుకొని చైనావారిని దేశమునుండి తరిమివేయుటకు దీక్షతో పూనుకొనవలెను. వీటన్నిటికి విశేష ధనము కావలెను. ధనార్జనకు పన్నులు హెచ్చుచేసి, ప్రజల నర్థించుటయే మార్గము. ఈ ప్రక్రియలో ప్రణాళికాభివృద్ధి వెనుకబడుచేమోనని విచారము గల్గుచున్నది. పన్నులు హెచ్చించినా రైతాంగము ఎక్కువ అలజడి చూపుటలేదు. మన దేశములో పీరులకు కొదువ లేదు. ప్రజ్ఞావంతమగు వాయుకత్వము గలదు. లవోర్పుత్తి హెచ్చు చేయవలెను. వస్తూత్పత్తి పెంచవలెను. అందువల్ల దిగుమతులు తగ్గించి ఆ ధనము పరికరముల సేకరణకై వినియోగించవచ్చును. వ్యాపారస్థుల కొక హెచ్చరిక చేయుచున్నాను. యుద్ధం వచ్చిరదంటే ధరలు పెంచి అక్రమార్జనకు పూనుకోగూడదు. ప్రజలు భరించలేక ఉద్రేకమునకు పూనుకొందురు. ఢిల్లీలో అక్రమ వ్యాపారమువైపు ఇద్దరు లక్షాధికారులు చెరసాల కంపబడినారు. ఆంధ్రదేశములో దేశరక్షణ చటము అమలుచేయవలసిన అవసరము కల్పింపకుండా వ్యాపారులు న్యాయమైన ధరలు ప్రకటించి అమ్మవలెనని కోరుచున్నాను. శత్రువు విషయము లన్నియు గ్రహించుకొని ప్రభుత్వమునకు అండగా నుండవలెనని కోరుచున్నాను.

తర్వాత ముఖ్యమంత్రి కోరికపై సదస్యులు 50 బంగారు ఉంగరములు సమర్పించిరి. శింగనపల్లి సమితి అధ్యక్షులు 18 ఉంగరములు మాంగుర్చి సమర్పించిరి. శ్రీ పేదా సుబ్బయ్యగారి కూతురు వేదికపై కొచ్చి సర్వాభరణములు తీసి యిచ్చారు. శ్రీ సీరిపి ఆంజనేయులు వెయ్యి రూపాయలు నగదు యిచ్చారు. జవానుల కొరకు జట్కాల సంఘమువారు అనేకవేల సిగరెట్లు, పుస్తకములు బహూకరించిరి. తర్వాత మంత్రులకు, కాంగ్రెసు అధ్యక్షునికి సమర్పించిన పూలమాలలు వేలం పాడబడెను. కాంగ్రెసు అధ్యక్షుని హారము శ్రీ నరసన్న వెయ్యిన్నూట పదార్లకు కొనిరి. శ్రీ సుబ్బారెడ్డి నారిహారమును పుట్నూరు సమితి అధ్యక్షులు శ్రీ వెంకటరామిరెడ్డి 1116 రూపాయలకు పాడిరి. ముఖ్యమంత్రికి వేసిన హారము తాడిపర్తి వి. కె. నోబిరెడ్డి వెయ్యిన్ని అయిదువార్లకు తీసుకొన్నారు. ఇంకను చిత్రములు, కళాఖండములు ఒకొకటి నూటపదార్ల వంతుం వేలం పాడబడినవి. అనేకమంది నగదు విరాళములు కూడ యిచ్చారు. ప్రజల ఉత్సాహము చూచి మంత్రులు సంతసించారు.

చెరుకు సాగుకు అనుబంధ క్షేత్రాలు

కేంద్ర వ్యవసాయమంత్రి డా॥ సింగ్ ప్రశంస

ఉయ్యూరు, జనవరి 12: కేంద్ర వ్యవసాయమంత్రి డాక్టర్ రామ్ సుభాగ్‌సింగ్ నేటి సాయంత్రము సంచదార ఫాక్టరీ సహకారములో నిర్వహిస్తున్న 'చెరుకు తోటలను' చూచారు. 20 యకరాల్లోవున్న ఈ చెరుకుతోటను ఫాక్టరీదగ్గర కౌలుకు తీసుకొని డిపార్టుమెంటు నిర్వహిస్తున్నది. అనకాపల్లి చెరుకు పరిశోధన కేంద్రముఅధిపతి శ్రీ యం. అప్పిరెడ్డి కాంతం, చెరుకు అభివృద్ధి ఉద్యోగులు మంత్రికి ఈ అనుబంధకమలాన్ని చూపించారు. సి. ఒ. 997 రాష్ట్రీయులోని అనుబంధ కమతాలలో వ్యాప్తములో వున్నదని, సి. ఒ. 975 నుండి దిగుబడి బాగావున్నట్లు చల్లపల్లి; ఉయ్యూరు, తణుకు, సామర్లకోటలలో లేలినట్లు మంత్రికి తెలియజేయబడింది. వ్యవసాయశాఖవారి అనుబంధ కమతాల కృషిని మంత్రి ప్రశంసించారు.

తరువాత డాక్టర్ రాం సుభాగ్‌సింగ్ కె. సి. పి. లిమిటెడ్ సంచదార ఫాక్టరీని సందర్శించారు. ఫాక్టరీ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ వి. రామకృష్ణ, మేనేజరు యన్. సీతారామారావు మంత్రికి స్వాగతము చెప్పారు. ఫాక్టరీలోనే విందుకూడా చేశారు.

రష్యా కమ్యూనిజం

శ్రీ ఎల్లెన్ డబ్ల్యు. డలెస్

కమ్యూనిజం, దాని కార్యకలాపాలనుగురించి ఏడేళ్లపాటు విస్తృతంగా పరిశీలించినమీదట నాలోని ఆశాభావం ధ్రువపడింది. కమ్యూనిజం యొక్క సారం నానాటికీ దిగజారుతున్నదని నా విశ్వాసం.

నేను సైనికంగా ఆలోచించి మాట్లాడటం లేదు. ఆమాటకొస్తే రష్యాకు అన్నిటికన్నా మిసుగా ఆయుధ బలాధిక్యత ఉన్నది.

నేను కమ్యూనిజం స్వరూపంలో జైట పడుతున్న బలహీనతలను గురించి ప్రస్తావిస్తున్నాను. ఆదిలో కమ్యూనిజంలో కనిపించిన తీవ్రత కొంతవరకు చప్పబడి పోయిన సంగతిని గురించి మాట్లాడుతున్నాను.

కమ్యూనిజానికి తుప్పు పట్టింది. స్టాలిన్ దౌర్జన్యాం సాయిని కమ్యూనిజం ఇంకపై ఎన్నడూ అందుకోలేదు. శ్రీ కృశ్చేవ్ మనలను (అమెరికన్లను) సమాధి చేయటం గురించి మాట్లాడవచ్చును. కాని యదార్థ విషయాలను గమనిస్తే వారు స్టాలిన్ విధానాన్ని మాత్రమే గాక స్టాలినిస్టు రహస్యంగా తమకు కల సంబంధాని కూడా సమాధి చేయనంపి యున్నది.

కమ్యూనిస్టు విధానం క్రింద ఉన్న జీవన స్థితిగతులు స్వరంగ్రత పాశ్చాత్య పారిశ్రామిక దేశాలలో సర్వ సాధారణంగా ఉండే స్థితి గతులకన్నా తక్కువ స్థాయిలో ఉన్నాయనే సంగతిని ప్రపంచం నానాటికి మరింత ఎక్కువగా గుర్తిస్తున్నది. ఆ విషయాన్ని కూడా తొక్కిపెట్టటానికి శ్రీ కృశ్చేవ్ ప్రయత్నించవలసి ఉంటుంది.

ఎనిమిదు గోడలు, అంక్షలు ఉన్నప్పటికీ ఏళ్ల తరబడిని తూర్పు యూరోప్, కమ్యూనిస్టు చైనా, క్యూబాలో స్వైతం అనేకులు కమ్యూనిజం నుండి తప్పుకోవటంలో కల అంతరార్థాన్ని కూడా వారు కప్పిపుచ్చటానికి ప్రయత్నించవలసి యున్నది.

పెట్టుబడిదారీ తనం పతనం గురించి మార్క్స్ చేపడిసిన సిద్ధాంతం అసత్యమని ఋజువయ్యింది. ప్రతిచోటా స్వేచ్ఛా సమాజం తిరిగి స్వయంగా దేశాన్ని నిర్మించుకోవటంలో అద్భుతమైన శక్తిని ప్రదర్శిస్తున్నది. మన స్వేచ్ఛా సమాజంలో సాంఘిక, సాంస్కృతిక ఆధ్యాత్మిక అవకాశాలు నానాటికీ పెరుగుతూ ఉండటంలో కమ్యూనిస్టు ప్రపంచంలో నిస్పృహ మరింత అధికంగా కన్పిస్తున్నది. ఈ అంశాల నన్నిటిని శ్రీ కృశ్చేవ్ పైకి పొక్కకుండా చేయవలసి ఉంటుంది.

రాజకీయ విషయాలలో కూడా కమ్యూనిజం దిక్కుతోచని స్థితిలో ఉన్నదనే విషయాన్ని కూడా వారు పూడ్చివేయటానికి ప్రయత్నించాల్సి ఉంది. నేడు కనబడుతున్న స్వామ్యవాదులు, వలసవాదులు ఒక్క కమ్యూనిస్టు సర్వాకాంక్షిందనే కానవస్తున్నారు.

భవిష్యత్తును గురించి నాకున్న సమ్మకం రష్యాలో నానాటికీ అధికంగా కనబడుతున్న నిరర్థకతపై కూడా ఆధారపడి ఉన్నది. లెనిన్, బోల్షెవిక్‌లకు రెండవతరం వారైన నేటి విద్యావంతులను కమ్యూనిజం ఆకర్షించలేక పోవటం దనటానికి రష్యాలో తార్కాణం కనిపిస్తున్నది.

నేడు వ్యక్తిగతంగా రష్యా ప్రజలకు యదార్థంగా ఎటువంటి భావాలు ఉనాయో మనకు బాగా తెలుసును. స్వేచ్ఛ, రక్షణలలో కూడిన అవకాశమిస్తే వారు నిస్సంకోచంగా మనపట్ల సర్వ సామాన్యంగా పాశ్చాత్య ఉద్యోగులపట్ల స్నేహభావాలను ప్రదర్శిస్తారు.

అమెరికా, పాశ్చాత్య దేశాలలోని జీవితం గురించి రష్యా ప్రభుత్వం వారికి నీజాన్ని బహు కొద్దిగా చెప్పింది. కాని విద్యావంతులు డైనా రష్యను ఇతర మార్గాల ద్వారా తెలుసుకున్న సత్యం. పాశ్చాత్య రాజ్యాలు పొందుతున ప్రయోజనాలలో కొన్నిటిని తాను కూడా సాధించాలనే కోర్కెను వారిలో రేపింది.

రష్యన్లు ప్రాచ్యదేశ మార్గంలో నడవ టానికి యత్నపడటం లేదనే విషయంలో నాకు తగినంత నమ్మకం ఉన్నదీ. వారికి కమ్యూనిస్టు చైనాతో ఉన్న గొడవలు పూర్తిగా రాజకీయాలకు సంబంధించినవి మాత్రమే కావు. వ్యక్తిగతంగా, సమూహంగా రష్యన్లకు చైనా కమ్యూనిస్టులపై ఇష్టంలేదు.

నేడు రష్యన్ ప్రజలకు సైతం వారి ప్రభుత్వ నిర్ణయాలను మాటిగా ఎదుర్కొనే స్వేచ్ఛ లేదని నేను అంగీకరిస్తున్నాను. అయినప్పటికీ ఎక్కువ స్వేచ్ఛను, లేదు కృషి ఫలితంలో న్యాయంగా రావల్సిన వాటాను కోరి రష్యాలో అంతర్గతంగా రగిలియున్న ఒక పత్రికి మెల్లిగా కూడదీసుకుంటున్నదని నా అభిప్రాయం. మన జీవితంలో పోల్చి చూస్తే రష్యాలో జీవితం నిర్జీవమైనది.

ప్రజల నాడి ఏవిధంగా ఉన్నదీ చూసుకుని దానికి తగ్గట్టుగా నడుచుకోవటంలో శ్రీ కృశ్చేవ్‌ను మించినవా డెవ్వరూ లేరంటారు. అనేక పర్యాయాలు వారు ప్రజల ఆవేశాలను సరకుచేసి నడుచుకున్నారు. అటువంటి పనిని స్టాలిన్ ఎంతో ఆరుదుగా కాని చేసేవారు కాదు. ఇందుకొక ఉదాహరణ యిస్తాను. శ్రీ కృశ్చేవ్ శ్రీ బెన్నీ గుడ్‌మన్‌ను రష్యాలోకి రానివ్వటానికి కారణం వారికి ఆ సంగీతం నచ్చటం కాదు. వారికా సంగీతం నచ్చదు, కాని వారి ప్రజలలో చాలామందికి ఎంతో యిష్టం.

కమ్యూనిజం, దాని కార్యకలాపాలు, మన పాశ్చాత్య నాగరికతల మధ్య శాంతియుత పోటీని కోరుతున్నామని శ్రీ కృశ్చేవ్ చెప్పిన విషయాన్ని మనం చిరకిక గుర్తుకు తెచ్చుకుందాం. ఈ రెండు విధానాలు నిజంగా పరస్పరం చేరువకు రానివ్వటానికి మాత్రం వారు సాహసించటం లేదని నా అభిప్రాయం.

ఏది ఏమైనా క్రమేపీ ఈ లక్ష్యం నిర్ధిస్తుంది. మనం వారు తమ సవాలుకు కట్టుబడి ఉండేటట్టు చూద్దాం. ఈ రెండు విధానాల నిలువను నిష్పక్షపాతంగా తూకం వెయ్యటానికి చేయగలిగినదంతా చేద్దాం. వారి ఆర్థిక సౌభాగ్యాన్ని, సంస్కృతిని, ప్రీతి పదికే జీవిత సూత్రాలను మనవాటితో పోల్చి చూడనివ్వండి. ఫలితం గురించి నాకు సందేహం లేదు.

పాన్‌ఫ్రాన్సిస్కోలో అమెరికన్ వ్యాయవాదుల సంఘం 85 వ వార్షిక సమావేశాన్ని జరిగినప్పుడు నేను నా ఉపన్యాసంలో చెప్పిన కొన్ని విషయాలివి. నా నిర్ధారణలను ఎక్కువమంది పరిశీలనకు వారిముందుంచే అవకాశం లభించినందుకు సంతోషిస్తున్నాను. నేడు అమెరికన్లు, రష్యన్లు నిలబడిన పరిస్థితిని గురించి బాగా అర్థం చేసుకోవటానికి ఇవి దోహద మిస్తాయని నేను భావిస్తున్నాను.

ఇటీవల రష్యా సాధించిన అంతరిక్ష విజయాలు నా నిర్ధారణలను మమ్మ చేస్తాయని నేను అనుకోవటంలేదు. విజ్ఞానశాస్త్రం, సాంకేతిక రంగాల్లో రష్యన్లు ఎంత ఉన్నతంగా పోటీ పడుతున్నదీ బహుశా కొలదిగా గుర్తించాం. నేడు మనం ప్రయోగిస్తున్న వాటికన్నా పెద్ద వ్యోమనౌకలను ప్రయోగించే సామర్థ్యం వారి కున్నదనే విషయాన్ని కూడా మనం గుర్తించాలి.

కాని ప్రపంచ శాంతి భద్రతలకు అంతిక్షణలోని వింతలను వెలికితీయటం కన్నా టానికి యత్నపడటం లేదనే విషయంలో గోడలు కట్టుకున్న తమ సమాజాన్ని కమ్యూనిస్టు చైనాతో ఉన్న గొడవలు పూర్తిగా రాజకీయాలకు సంబంధించినవి మనం అమితవిస్తున్న మానవ స్వేచ్ఛా వాతావరణంలోకి మళ్లించటం ఎక్కువ అవసరం. —ఎన్. ఎస్. ఎస్.)

కులతత్వాన్ని రెచ్చగొట్టే సభలు జరుపరాదు

—శ్రీ బి. ఎస్. మూర్తి హితవు

ముంగండ, జనవరి 12: కుల, వర్గతత్వాన్ని రెచ్చగొట్టే సభలు జరుపరాదు. జాతీయతను పెంపొందింపజేసే, శ్రీ నెహ్రూ నాయకత్వాన్ని బలపరచే సభలు మాత్రమే జరుపవలసినదిగా నిమ్నజాతులవారికి కేంద్ర ఉపమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి యిటీవల కొత్తపేట తాలూకా నరేంద్రపురం సభలో విజ్ఞప్తిచేశారు.

అఖిలభారత నిమ్నజాతుల సంఘాధ్యక్షుడు అయిన శ్రీ మూర్తి యింకా యిలా అన్నారు:

"దేశ రక్షణనిధికి యిటీవలే సంఘంతరఫున రు 5 వేలు యివ్వటం జరిగింది. హరిజన సమస్యలు ప్రస్తుతం త్వరితగతిని పరిష్కారం కావటంలేదు. హరిజనులకు ఇళ్ల స్థలాలు, ఉచిత విద్యార్థి వేతనాల విషయంలో యింకా జాప్యం జరుగుతూనేవుంది. ప్రగతి పథంలో పురోగమిస్తున్న మనదేశంలో యింకా కులాలు అంటూ వుండటం బాగులేదు. కులమత నిర్భేదాలు పోనంతకాలము జాతికి అభ్యున్నతి లేదు. ఓటుద్వారా వచ్చిన సమానత్వం ఆర్థిక, నైతిక విషయాలలో కూడా రావాలి. కులాలవిరక్షణ పోవాలంటే, కులాల ప్రాతిపదికపై హాస్టళ్లు పాఠశాలల ఏర్పాటును అవుచేసే, ప్రతిపేద విద్యార్థికి సమానత్వంకల పాఠశాలలు, హాస్టళ్లు నెలకొల్పాలి.

ప్రభుత్వంవారు ఏర్పాటు చేస్తున్న గ్రామీణ స్వచ్ఛందదళంలో ప్రతివారు చేరాలి. కాయకష్టంచేసేవారు వారావికి ఒకరోజు శ్రమఫలితాన్ని రక్షణనిధికియ్యాలి దేశ రక్షణకృషిని బలపరచాలి."

సభకు పంచాయతీ అధ్యక్షుడు శ్రీ తుల్లా సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. శ్రీ మంతెన వెంకటనూర్యసుబ్బరాజు, శ్రీ గణపేశ్వరరావు, శ్రీ రామారావుగార్లు కూడా ఉపన్యసించారు. అంతకుముందు, మంత్రి ప్రభృతులకు తాలూకా నిమ్నజాతుల సంఘాధ్యక్షుడు శ్రీ సరిపెల్ల భీమయ్య స్వాగతం చెప్పారు.

శ్రీ సుబ్రహ్మణ్యం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల తరఫున ప్రధానోపాధ్యాయుడు (శ్రీ వి. లక్ష్మీసుందరం రక్షణనిధికి గాను రు 1116 లు మంత్రికి సమర్పించారు.

ఉన్నత పాఠశాలలో జరిగిన సభలో మాట్లాడుతూ, కోనసీమలో ఒక పాలిటెక్నిక్ ఏర్పాటు చేయాలన్న తమ చిరకాలవాంఛ నెరవేరకుండా నిలిచిపోయిందని ఉపమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి అన్నారు.

సారావతీ జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్వహణ

కేంద్రాన్ని ఆర్థికసహాయం కోరినట్టు నిజలింగప్ప

బెంగుళూరు, జనవరి 10: సారావతీలోయ జలవిద్యుత్ ప్రాజెక్టును త్వరితగతిని నిర్వహించి శ్రీ ఏడాది ఆఖరుకు గాని లేక ఫిబ్రవరి, 1964, నాటికి గాని కనీసం రెండు విద్యుదుత్పాదక యంత్రాలనునిలిచేయించటానికి ఆర్థిక సహాయం యివ్వవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరిందని నేడిచట మైసూరుముఖ్యమంత్రి, శ్రీ ఎస్. నిజలింగప్ప పత్రికా ప్రతినిధులకు వెల్లడించారు.

రాష్ట్రంలోని విద్యుత్ కొఱతను గురించి ప్రస్తావిస్తూ వారు కనీసం వచ్చే ఏడాది నాటికైనా రెండు పేకేజి విద్యుదుత్పాదక యంత్రాలను దిగుమతి చేసుకుంటామని తెల్పారు.

1963-64 వార్షిక ప్రణాళికను ఖాయపరిచే విషయంలో ప్రణాళికాసంఘం సలహాదారు, శ్రీ ఆర్. ఎస్. కృష్ణస్వామితో నిన్నటి నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు సంప్రదింపులు జరుపుతున్నారు.

హోగెనకల్‌లో విద్యుదుత్పాదక కేంద్రాన్ని నెలకొల్పదలచిన స్థలాన్ని వచ్చేనెల ప్రారంభంలో సందర్శించి తగిన నిర్ణయం తీసుకోవటానికి తాము మద్రాసు ముఖ్యమంత్రిని ఆహ్వానించామని, ఆంధ్ర, కేరళ ముఖ్యమంత్రులనుకూడా ఆహ్వానించాలని సంకల్పించుకున్నామని శ్రీ నిజలింగప్ప పత్రికా ప్రతినిధులకు వెల్లడి చేశారు.

లేఖలు

పడవల వ్యాపారం దుస్థితి

అయ్యా, ఆంధ్రప్రదేశములో రాకపోకల రవాణాలకు, రైల్వే, రోడ్డు రవాదారులేగాక, జల మార్గములలో స్టీమర్లు, పీడలు, కాల్వతొట్టి పడవలు, వావలు మొదలగు వాటిద్వార అనేక విధములుగా రవాణా వ్యాపారం జరుగుచున్నది. గోదావరి బకింగ్‌హామ్ కాలువలద్వారానుమారు 15 వేల కాల్వతొట్టి పడవలు నడుపబడుచూ పడవల రవాణ

చైనాతో యుద్ధం అంతం కాలేదు

పట్టుదలే సడలకూడదని ప్రజలకు శ్రీ గోపాలరెడ్డి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 12

చైనావారిని భారత సరిహద్దుల్లోంచి తరిమివేసేవరకు దేశము అంతా ఎట్టుదలతో కసితో కృషి చేయాలని ఈ విషయంలో తిల ఒగ్గికూడదని కేంద్ర సమాచారమంత్రి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి నిన్న సాయంత్రం ఇక్కడ చెప్పారు.

కేంద్రమంత్రి ప్రదర్శన మైదానములో సమాచార మంత్రిత్వము తాలూకు ప్రాంతీయ ప్రచారవిభాగమువారు ఏర్పాటుచేసిన 'జాతీయ అవసరపరిస్థితి సాధన సంపత్తి సమీకరణ' సైగోష్ఠిని ప్రారంభించారు. రాష్ట్ర సమాచార శాఖమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు అధ్యక్షత వహించారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన కుమారి డి. సురేఖా విద్యార్థుల కర్తవ్యం గూర్చి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు దేశములో ఎవరికీ తీసిపోలేదని తాను, మరోముగ్గురు మిత్రులు మొట్టమొదట లక్తదానము చేసినట్లు తెలియజేశారు.

శ్రీ పి. వి. రాజగోపాల్, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో రాజకీయశాస్త్ర విభాగము అధిపతి 'వివత్కర పరిస్థితిలో పౌరుల కర్తవ్యము' గూర్చి ఉపన్యసించారు. ఎవరి విధులను వారు సక్రమంగా నిర్వహించి యుద్ధనిర్వహణ సామర్థ్యమును పెంపొందించాలన్నారు.

చైనావారి దురాక్రమణ మన అభివృద్ధి కార్యక్రమాలకు పెద్దనష్టమని ఏ పరిస్థితులలో ప్రజాస్వామికను విరమించడము కూడదని భారత అర్థికసంస్థ డైరెక్టరు ప్రొఫెసర్ ఎస్. వి. అయ్యర్ చెప్పారు. తటస్థ విధానము లాభించిందని అన్నారు.

"చైనావారి దురాక్రమణవలన కీడులో మేలు జరిగింది, తత్ఫలితంగా దేశము బలపడింది" డాక్టర్ గోపాలరెడ్డి చెప్పారు.

డా॥ గోపాలరెడ్డి ఇలా చెప్పారు: "యుద్ధం ముగియలేదు. దీర్ఘకాలం ఇది సాగవచ్చు. చైనావారు విస్తరణవాదులు. సిలోనియాంగ్, మంచూరియా, మంగోలియా, టిబెట్‌లను కబళించివేసి, లడక్‌లగుండా మనదేశంలోకి చొచ్చుకొనివచ్చారు. నేపాల్, భూటాన్, సిక్కింలలో ప్రవేశించేదానికి పాంచివున్నారు. ఆక్రమించిన ప్రాంతము నదిని సెప్టెంబరు 8 స్థితికి వెడితేతప్ప భారతదేశము శత్రువుతో చర్చలను ప్రారంభించబోదు' అందువలన ప్రజలు యుద్ధమునకు సంసిద్ధులు గానే వుండాలి."

శ్రీ పి. వి. నరసింహారావు ఉపసంహారవచనం గముతో చైనా-భారత్ వివాదములోని అంతరార్థము జనసామాన్యమునకు తెలిసేరీతిగా ప్రచారము సాగాలని చెప్పారు.

ఈ సందర్భమున 'సుష్మైరా' జరిగింది.

మద్యనిషేధం

లాల్ బహదూర్‌కు రాజకీయ బాధితుల విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 10: చైనా దురాక్రమణను సాకుగా కొని కొందరు కాంగ్రెసు సభ్యులు మద్యనిషేధాన్ని రద్దుచేయ ఉద్యమించడము శోచనీయమని, ఇది ఎంత మాత్రము సమర్థనీయము గాదని మద్యనిషేధానికి అంకితమైన కాంగ్రెసు, దళ్ళు కక్కుర్తికి దానిని 'రద్దుచేయడము ఎంత మాత్రము వాంఛనీయము గాదని రాజకీయ బాధితుల సంఘం ప్రతినిధి శ్రీ కారెంచెట్టి విశ్వనాథం కేంద్ర అంతరంగికశాఖ మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రికి ఒక విజ్ఞప్తి సమర్పించారు.

కొందరు భాగ్యవంతులు మద్యానికి బానిసై దానిని విడనలేకుండా ఉన్నారని, దరిద్రులను ఉద్ధరించడానికి పెట్టిన ఈ విధానమును రద్దుచేయరాదని శ్రీ విశ్వనాథం కోరారు. ప్రభుత్వాన్ని బలహీనపరచే ఏ కార్యక్రమాన్ని గాని ఈ అత్యవసర పరిస్థితిలో చేయకూడదని, మద్యనిషేధానికి దీక్షనూనిన కాంగ్రెసువారు మద్యము త్రాగమని చెప్పే స్థితి రావడము దురంతమని శ్రీ విశ్వనాథం ఖండించారు. ఈనెల 19 న ముఖ్యమంత్రుల సమావేశంలో ఈ సంగతి చర్చిస్తారని విన్నాము గనుక చిరకాలం కాంగ్రెసు సేవకు అంకితమైన తాము ఈ రెండు మాటలు చెప్పుకున్నామని విశ్వనాథం అన్నారు.

రాష్ట్రంలో ఎన్. సి. సి. లు

వచ్చేసంవత్సరానికి 56 వేలు: నూతన డైరెక్టరు వెల్లడి

హైదరాబాద్, జనవరి 11: వచ్చే విద్యాసంవత్సరాంతమునకు రాష్ట్రంలో ఎన్. సి. సి. ల సంఖ్య 56,100 అవగలదని నూతనముగా నియమించబడిన ఆంధ్రప్రదేశ్ ఎన్. సి. సి. డైరెక్టరు ఎయిర్ కమోడోర్ శ్రీ సత్యనారాయణ నేడు పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో చెప్పారు.

రాష్ట్రంలో ఇప్పుడు 1,42,680 ఎ. సి. సి. లు (8856 బాలికలు) ఉన్నట్లు ఆయన తెలిపారు. ఎన్. సి. సి. జూనియర్ డివిజన్‌లో 6,000 మంది బాలురు, 1000 మంది బాలికలు (అంతా కళాశాలలనుండి) ఎన్. సి. సి. సైపులు 16 వేలు, సీనియర్ డివిజన్ ఎన్. సి. సి. లు 10,500 (2000 బాలికలతో సహా) ఉన్నట్లు తెలియజేశారు.

ఎన్. సి. సి. విస్తరణకు రు. 44.45 లక్షల ఖర్చు అవుతుందని కూడా ఎయిర్ కమోడోర్ సత్యనారాయణ అన్నారు.

ప్రథమ చికిత్సలో స్వల్పకాల శిక్షణ

రాష్ట్ర మెడికల్ ఎమర్జన్సీ సంఘం సమీక్ష

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 10: రాష్ట్ర మెడికల్ ఎమర్జన్సీ సంఘం నేడు ఆరోగ్య మంత్రి శ్రీ శివరామప్రసాద్ అధ్యక్షతను సమావేశమై లయన్సు క్లబ్, ఇండియన్ మెడికల్ సంఘం సెయింట్ జాన్ అంబులెన్సు బ్రిగేడ్, ఆంధ్ర యువతి మండలి, నవజీవన మండలి, భారత్ సేవక్ సమాజ్, రోటరీక్లబ్ లాంటి కొన్ని సాంఘిక సేవా సంస్థల కృషిని చర్చించారు. సమావేశానికి వైద్యశాఖల డైరెక్టరు, ప్రజారోగ్య డైరెక్టరు హాజరయ్యారు.

అవసరమైన సంస్థలు ప్రథమ చికిత్స, హోం నర్సింగ్‌లలో శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలియజేయబడింది. ప్రవీణ సంఘాలవారు చేస్తున్న పని వివరము చేయబడింది.

ప్రమాదము సంభవించినప్పుడు ఆస్పత్రుల నిర్వహణకు సంబంధించి ప్రవీణులు తమ సిఫారసులను అందజేశారు.

అనస్థీషియా, పథాలజీ, బాక్టీరియాలజీ, ఆర్థోపెడిక్సు, రక్తము ఎక్కించడములోని ఆస్పత్రులలో వైద్యులకు ఇస్తున్న స్వల్పకాలిక శిక్షణ,—హైదరాబాద్, విశాఖపట్నం, కర్నూలు, గుంటూరు, వరంగల్లు, కాకినాడ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రులలో సహాయ నర్సుల శిక్షణ గూర్చి సమావేశము పరిశీలించారు.

ప్రతి సంస్థలో 25 నుండి 30 మందిని చేర్చుకొని శిక్షణ ఇస్తున్నారు. అవసరము వచ్చినప్పుడు శాశ్వత నర్సింగ్ సిబ్బంది స్థానే వీరు పనిచేస్తారు.

మొదటి తరగతి 1963 ఫిబ్రవరి 1న ప్రారంభమవుతుంది. 1963 మేలో రెండవ జట్టుకు శిక్షణ ఇస్తారు. శిక్షణ కాలము మూడు నెలలు. ఉస్మానియా కింగ్‌జార్జి ఆస్పత్రులలో ఆపరేషన్ థియేటర్లలో పని చేసే రెగ్యులర్ నర్సులకు మూడు నెలల శిక్షణ ప్రారంభమైనట్లు అత్యవసర సంఘం ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

పాత మెడికల్ సిబ్బందికి శిక్షణ అవసరమవుతోందని, వైద్య సేవల డైరెక్టరు జనరలు సూచించిన పాఠ్యక్రమమును అనుసరిస్తున్నట్లు చెప్పారు. శిక్షణ సంస్థలలో ప్రవేశమును రెట్టింపు చేయుటకు చర్యలు తీసుకుంటున్నారు.

తెలంగాణాలో శిస్తువసూలు

ఫిబ్రవరి ఆఖరువరకు వ్యవధి ఇవ్వాలని విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 12: తెలంగాణాలో భూమిశిస్తు వసూలుకు గడువును ఫిబ్రవరి ఆఖరు వరకు పొడిగించాలని ఒక ప్రకటనలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ వై. వి. కృష్ణారావు కోరారు.

శ్రీ కృష్ణారావు ఇల్లా చెప్పారు: "రెవిన్యూ మంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి తెలంగాణాలో భూమిశిస్తు చెల్లించుటకు ఫిబ్రవరి 10 వరకు గడువు ఇచ్చారు. బాగానే ఉంది.

ఆంధ్రప్రాంతములో భూమిశిస్తును మూడు, నాలుగు వాయిదాలలో మార్చిలోగా వసూలు చేస్తారు. తెలంగాణాలో అబి స్థైర్యకు భూమి శిస్తును జనవరిలోను తబి స్థైర్యకు శిస్తును జూన్‌లోను వసూలుచేస్తారు. 75% శిస్తు ఒక్క వాయిదాలో జనవరిలోనే వసూలు అవుతుంది. తెలంగాణాలో కూడా వాయిదాల మీద వసూలుచేసే పద్ధతి అనుసరించాలనే కోరిక ఉంది.

మహసూళ్ల కాలంలో ధాన్యం ధర తక్కువగా ఉంటుందని అందరికీ తెలిసిందే. ఈ సంవత్సరము తగ్గుదల అపూర్వముగా ఉంది. నిజామాబాద్‌లో అక్కుర్ల ధర క్వింటల్ రు. 27 ఉంది. నిరుడు రు. 34, ఆపైన కూడా ఉంది. అదనపు శిస్తు చట్టము వలన భూమి శిస్తు ఏక్ ఫసల్ భూమికి రు. 24 లు, దు ఫసల్ భూమి యకరానికి రు. 30 అయింది. రూపాయికి నాల్గు అణాలు చొప్పున రక్షణ నిధికి వసూలు చేయాలని ఉత్తర్వులు ఇచ్చినట్లు కూడా తెలుస్తున్నది. ఇవన్నీ కలుపుకుంటే యకరానికి రు. 36 చెల్లించాల్సి ఉంది. ఇదిగాక తక్కావీ అప్పు వాయిజాదాలు, కోఆపరేటివు అప్పులు ఉంటే కట్టాలి. ఈ సంవత్సరము ధాన్యము పంట ఎకరానికి 5 నుంచి 7 సకరాల వరకు తగ్గింది. వ్యవసాయం ఖర్చులు అధికము అయ్యాయి. ధరలు తగ్గినందున రైతు దెబ్బతిన్నాడు.

పరిస్థితులు ఇల్లా ఉన్నందున తెలంగాణాలో భూమిశిస్తు వసూలుకు గడువును ఫిబ్రవరి ఆఖరువరకు పొడిగించాలని కోరుతున్నాము. ధాన్యాన్ని కొని ధరలు సరనమైన స్థాయిలో ఉండేట్టు చేయవలసిందిగా కూడా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

రాజధాని వార్తలు

ఏ ప్యార్థి ఏ తరణ

రు. 450 ల స్కాలర్ షిప్పు విరాళం: కేంద్ర విద్యాశాఖ ప్రశంస

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 12: ఉస్మానియా విశ్వవిద్యాలయం వ్యవసాయ కళాశాలలో చదువుకుంటున్న మొదటి సంవత్సరం బి. ఎస్. సి. విద్యార్థి జాతీయ రక్షణనిధికిగాను తన స్కాలర్ షిప్పు మొత్తాన్ని విరాళం ఇచ్చినందుకు కేంద్ర విద్యాశాఖవారు ఆ విద్యార్థిని అభినందించారు.

విద్యార్థి పేరు శ్రీ ఏ. భరత్‌భూషణ్. ప్రీ-ఎగ్జిక్యులర్ పరీక్షలో మొదటివాడుగా పరీక్ష ఇచ్చి నెగ్గినందుకుగాను ఆతనికి భారత ప్రభుత్వం రు. 450 లు స్కాలర్‌షిప్ ఇచ్చింది. ఆ మొత్తాన్ని అతడు రక్షణనిధికి సమర్పించాడు.

భారతప్రభుత్వ విద్యాశాఖ సలహాదారుడు అతని ఈ ఉదాత్తకార్యాన్ని, నీతరణను, త్యాగాన్ని, దేశభక్తిని మెచ్చుకుంటూ అతనికి ఒక ఉత్తరం వ్రాశారు.

వివేకవర్ధినీ విద్యా సంఘం విరాళాలు

హైదరాబాదు వివేకవర్ధినీ విద్యా సంఘం నడిపిస్తున్న వివిధ సంస్థలలోని విద్యార్థులు సిబ్బంది కలిపి ఇంతవరకు రక్షణనిధికి రు. 23 వేలు విరాళంగా ఇచ్చారు.

ఇదిగాక వివేకవర్ధినీ కళాశాల సిబ్బంది ప్రత్యేకం మీద రు 4000 లు తమ ప్రావిడెంటుఫండు నుండి రక్షణ ప్రాంతంలో పెట్టారు.

వి. వి. కన్యాశాల విద్యార్థిని కుమారి శోభ ముఖ్‌పాల్కర్, ప్రాథమిక పాఠశాల విద్యార్థిని కుమారి జోషిగాయత్రి గణపతిరావులు ఉంగరాలు విరాళం ఇచ్చారు.

విలాసయాత్రా టిక్కెట్లు

రవాణా కార్పొరేషన్ సంక్రాంతి కానుక

హైదరాబాద్, జనవరి 12: ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా కార్పొరేషన్ సంక్రాంతి కానుకగా జనవరి 14 నుండి విశాల హైదరాబాద్‌లో విలాసయాత్రకు టిక్కెట్లు జారీచేస్తున్నారు. ఈ టిక్కెట్లను ఆదివారాల్లో, శలవుదినాల్లో ఇస్తారు. పిరియడ్ పెద్దవారికి రు. 1, పిల్లలకు 0.75 నయాపైసలు పెట్టారు. ఈ టిక్కెటుతో మొదటి బస్సు సర్వీసుముండి ఆఖరు బస్సు వరకు అన్ని మార్గాలలో ప్రయాణం చేయవచ్చును. టిక్కెట్లు చార్మినార్ ఆఫ్‌జల్‌గంజ్, రాణిగంజ్, సికింద్రాబాద్ స్టేషన్ల వద్ద అమ్ముతారు.

డిస్టిలరీ ఉద్యోగులసమావేశం

హైదరాబాద్, జనవరి 11 ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి జనవరి 27వ తేదీన డిస్టిలరీల ఆవరణలో ప్రభుత్వ డిస్టిలరీ ఉద్యోగుల సమితి వార్షిక సమావేశమును ప్రారంభిస్తారు. ఎక్సయిజు మంత్రి శ్రీ ఎం. ఆర్. ఆప్పారావు అధ్యక్షత వహిస్తారు.

వి. వి. గురుమూర్తికి తులాభారం

నగరములోని ప్రముఖులు శ్రీ కె. ఎస్. నారాయణ అధ్యక్షతను సమావేశమై కార్మిక రవాణా శాఖలమంత్రి శ్రీ వి. వి. గురుమూర్తిని బంగారముతోతూచి ఆ మొత్తముకు జాతీయ రక్షణనిధికి సమర్పించాలని నిశ్చయించారు. ఇందునిమిత్తము శ్రీ బూరుగు ఈశ్వరయ్య అధ్యక్షుడుగా బంగారము సేకరణకు సంఘం ఏర్పడింది. శ్రీయుతులు కె. ఎస్. నారాయణ, ఎస్. బి. గిరి, సి. వి. కె. శ్రీనివాసులు ఈసంఘానికి ఉపాధ్యక్షులుగను, సోమావెంకటేశం, రంగపాండు, బి. ఆర్. లక్ష్మయ్య గౌలి ఈశ్వరయ్య కార్యదర్శులు గను, శ్రీ దండుబోల నరసయ్య కోశాధికారి గను వున్నారు.

కొత్త రిక్రూటింగ్ కార్యాలయం

డిసెంబరు 11 వ తేదీన సికింద్రాబాద్, బొలారంలోని దక్కన్ హోటల్ దగ్గర కొత్తగా బ్రాంచి రిక్రూటింగ్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు.

రాజభవన్ వార్తలు

హైదరాబాద్, జనవరి 12: ఇవాళ ఉదయం గవర్నరు రాజభవన్‌లో ఈ క్రింది వారిని కలుసుకున్నారు: రిటైర్డ్ మొదటి సభ్యుడు శ్రీ కె. ఎం. అనంతరామన్, డాక్టర్ భుజబలసింగ్, సికింద్రాబాద్; శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్, చైర్మన్ ఆఫ్ ఇండియా ప్రతినిధి శ్రీ వి. మాదిన్ కుర్వే, మరో ఇద్దరు.

నల్గొండజిల్లాలో రూపాయల దండ

నల్గొండజిల్లా యువజనకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సి. మల్లారెడ్డి: రక్షణనిధి వసూళ్లకుగాను ముఖ్యమంత్రి నల్గొండకు వెళ్లివున్న సందర్భంలో ఆయన మెడలో 2 వేల రూపాయలనోట్లు దండగా గుచ్చారు.

ఈ మొత్తాన్ని శ్రీ మల్లారెడ్డి స్థానిక నాగార్జున కళాశాలవిద్యార్థులవద్ద వసూలు చేశారు.

ఇంతేగాక నల్గొండవిద్యార్థులనుంచి వసూలు చేసిన కొన్నిబంగారపు ఉంగరాలను, వేతిగడియారాలనుగూడా ఆయన ముఖ్యమంత్రికి ఈ సందర్భంలో సమర్పించారు.

బెండి కూర్మన్న మృతికి సంతాపం

హైదరాబాద్, జనవరి 12: శాసనసభ్యులు, శ్రీకాకుళము జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ బెండి కూర్మన్న మృతికి శాసనసభా కాంగ్రెసు పక్షము ఉపనాయకుడు శ్రీ టి. వి. రాఘవులు సంతాపము తెలుపుతూ శ్రీ కూర్మన్న మృతివలన కాంగ్రెసు ఒక నమ్మకమైన, సమర్థమైన కార్యకర్తను శ్రీకాకుళమువిల్లా ఒకనాయకుని కోల్పోయిందనారు. కీర్తిశేషుని కుటుంబానికి సానుభూతి అందజేశారు.

జాతీయ భాషా సమస్య

బీహార్ శాసనసభ సభాపతి ప్రసంగం

అలహాబాద్, జనవరి 12: దేశంలో నూటికి ఒక్కనికిమాత్రం తెలిసిన ఇంగ్లీషును జాతీయభాషగా వుంచటం అనుచితము జాతి ఆత్మగౌరవానికి భంగము అని బీహార్ శాసనసభ సభాపతి లక్ష్మీనారాయణ సుధాంశు నేడిక్కడ వక్కాణించారు.

అఖిలభారత హిందీ సాహిత్య సమ్మేళనం వారి హిందీ విశ్వవిద్యాలయం స్నాతకోపన్యాసం చేస్తూ శ్రీ సుధాంశు ఇంకా ఇట్లా అన్నారు: ఇంగ్లీషు ఆధికారభాషగా వున్నన్నాళ్ళూ దేశభాషలు వర్ధిల్లవు. దేశంలో అత్యధికసంఖ్యాకులకు అవగాహన అయే హిందీని జాతీయ భాషగా, అధికార భాషగా చేసుకోవాలి. ఈ మాట అనేవారంతా హిందీ సామ్రాజ్యవాదులనటం అసమంజసం. హిందీయేతర ప్రాంతాల ప్రజలపై ఈ భాషను బలవంతాన రుద్దాలని హిందీ వాదులు కోరుతున్నారనేది అబద్ధం. వీరు రాష్ట్రాలలో ప్రాంతీయ భాషలు, దేశస్థాయిలో హిందీ ప్రాధాన్యం పొందాలనే కోరుతున్నారు.

ఓటున స్వల్పకాలిక సైనిక సహాయం యాచన్తు ఉచితం

ఉమ్మడి పదతినిగాక, విడివిడి ఒప్పందాలద్వారా సహాయం రావాలని ఢిల్లీ అభిలాష

న్యూఢిల్లీ, జనవరి 13: స్వల్పకాలిక ప్రాతిపదికపై బ్రిటన్ భారత దేశానికి చేసే ఆయుధ సహాయం అంతా ఉచితంగానే లభిస్తుంది.

నస్సౌ సమావేశంలో అమెరికా అధ్యక్షుడు శ్రీ కెనెడీ, బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్ భారతదేశానికి 12 కోట్ల డాలర్లు ఖరీదుచేసే సైనిక సహాయం అందజేయాలని నిర్ణయించుకున్నారు. బ్రిటన్ వాటాలో సైనికసహాయం అంతర్భాగం.

ఇందులో సగం సహాయం బ్రిటన్, తదితర కామన్వెల్త్ రాజ్యాలు, మిగతా సగం నాటింగ్టన్ లభించవ చెయ్యగలవని అంచనా.

ఈ సహాయానికి రూపాయలలో మూల్యం చెల్లించవచ్చునని అమెరికా అధికారులు భావిస్తున్నట్లు స్పష్టమైంది. అట్లా వచ్చిన మొత్తంతో ఒక ప్రత్యేక నిధిని ఏర్పాటుచేసి, ఉత్తరోత్తర ఈ దేశంలో అమలుఅయ్యే ఆర్థికాభివృద్ధి పథకాలకు వినియోగిస్తారు. ఇందుకు పి. ఎల్. 480 సదుపబంధిదొకటి రూపొందించవలసి ఉంటుంది.

స్వల్పకాలిక, దీర్ఘకాలిక సహాయ పథకాల వివరాలను పరిశీలించడానికి ఆంగ్లో-అమెరికా బృందం సభ్యులుగా కొందరు రాయల్ వైమానికులు నిపుణులు త్వరలో ఇక్కడకు వస్తారు.

భారత వైమానిక బలంలోని బ్రిటిష్ ఫైటర్ విమానాలకు, అమెరికా రవాణా విమానాలకు అవసరమయ్యే విడిభాగాల సరఫరా విషయం ఈ బృందాలు పరిశీలించవలసి ఉంటుంది.

ఫ్రెంచి ఘాతకం కొరతవల్ల, కావలసిన విడిభాగాలన్నీ బ్రిటన్‌నుంచి దిగుమతి చేసుకునే వీలు లేకపోయింది. కాని ఇప్పుడు దేశరక్షణ కోసమని రకరకాల విమానాలకు కావలసిన విడిభాగాలను తెప్పించుకోవలసిన అగత్యంఏర్పడింది.

వస్తుతం ఉన్న వైమానిక దళాలను పటిష్టంచేసే విషయం బ్రిటిష్ బృందం పరిశీలిస్తుంది. అమెరికన్లు సరిపోద్దు రక్షణ వ్యవస్థకు రాడార్ సదుపాయాలు ఏర్పాటు చేసే విషయం పరిశీలించవచ్చు.

అప్పుడే కమ్యూనికేషన్లకు కావలసిన వచ్చే కొన్ని యంత్ర, పరికరాలను బ్రిటన్ తన సహాయంలో భాగంగా పంపింది. మరికొన్ని కెనడానుంచి వస్తాయి.

అన్నికంటే ప్రధానమైన సమస్య ఆర్థిక, సైనిక సహాయాలను నిదతీయటం. వీటిలో ఒకదానికై వేరొకదానికి ఉండగల ప్రభావాన్ని పాశ్చాత్య రాజ్యాలు పరిశీలిస్తున్నాయి. నిజానికి దీనివల్లనే భారతదేశం కోరుతున్న దీర్ఘకాలిక సైనిక సహాయం మరుగున పడుతోంది.

అప్పుడు పెద్దపెట్టున సైనిక సన్నాహాల జరుగవలసి ఉన్నందున, భారతదేశం తన ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలను కొంతవరకు తగ్గించుకోవాలని పాశ్చాత్య రాజ్యాలలో కొందరు చేస్తున్నవాదం అంగీకరించడానికి భారత ప్రభుత్వం సంసిద్ధంగాలేదు. ఆర్థిక, సైనిక సహాయాలు ఒకదానికొకటి విరుద్ధమైనవి కావని న్యూఢిల్లీ అభిప్రాయం. చైనీయుల దురాక్రమణను నిరోధించడానికి పటిష్టమైన పారిశ్రామిక ప్రాతిపదిక అవసరమని భావిస్తున్నది. గత యుద్ధకాలంలో పాశ్చాత్యరాజ్యాల అనుభవంకూడా ఇదే చెబుతోంది.

సైనికసహాయం చేసేనిమిత్తం కొన్ని రాజ్యాలు సమష్టిగా పూనుకొనుటం తగదన్న భావం ఈ దేశంలో బలపడుతోంది. ఏ రాజ్యానికి ఆ రాజ్యం విడివిడిగా ఒప్పందాలు చేసుకుని ఆయుధసహాయం చెయ్యాలని భారత్ కోరుతోంది.

భారత్‌పై చైనా దురాక్రమణ

మహాత్మాగాంధి శిష్యుడు ఆల్బర్ట్ వెస్ట్ ఖండన

కలకత్తా, జనవరి 13: దక్షిణాఫ్రికాలో మహాత్మాగాంధి ఆశ్రమం పెట్టినప్పుడు మొట్టమొదట ఆ ఆశ్రమంలో చేరిన ఆల్బర్ట్ వెస్ట్, భారత్‌పై చైనా దురాక్రమణను ఖండించాడు.

ప్రభుత్వ ఆహ్వానంపై శ్రీ వెస్ట్ ఆరు వారాల పర్యటనకోసం లండన్‌నుంచి ఇక్కడికి వచ్చారు.

"సరిహద్దు తగాదాఉంటే, శాంతియుతంగా పరిష్కరించుకోవాల్సింది. అలాకాకుండా భారత్ పై చైనా సాయుధ దండయాత్రి చేయడం తగినదేనని,"

"చైనా తనతప్పు తెలుసుకున్నది. మళ్లీ భారత్‌పై దాడి చేయకపోవచ్చు. సింహళ ప్రధాని, తదితరరాజ్యాలప్రతినిధులు శాంతంగా ఈ వివాదాన్ని పరిష్కరించాలని చేస్తున్న ప్రయత్నాలు ప్రశంసనీయం" అని శ్రీ వెస్ట్ అన్నారు.

పోలిష్ విదేశాంగ మంత్రి

వార్సా, జనవరి 12: పోలిష్ విదేశాంగ మంత్రి ఆదివారపాకి ఈనెల చివరన భారతదేశం సందర్శిస్తారని పోలిష్ వార్తా సంస్థ వెల్లడించింది.

HIGH CLASS WATCHES AT DRASTIC REDUCED PRICES
SIZE 10½ NO 93
Each guaranteed 5 years
7 Jewels Waterproof (NC) 40/-
15 Jewels Waterproof (NC) 55/-
7 Jewels Waterproof Calendar 50/-
17 Jewels Waterproof Calendar 65/-
FREE INDIA WATCH Co.
POST BOX NO.6765, CALCUTTA-7

గుత్తి పంచాయితీ సమితి,
గుత్తి (అనంతపూర్ జిల్లా)
టెండరు నోటీసు
RC. నెం. 72/63A 5-1-63

గుత్తి పంచాయితీ సమితి, (అనంతపూర్ జిల్లా)కు "వర్నివర్ సరఫరా"కు పి.డబ్ల్యు.డి. ఎం. ఇ. ఎస్., కైవేస్‌లో రిజిస్టరైన కంట్రాక్టర్లు మరియు ఖ్యాతిగల సంస్థలవద్ద నుండి దిగువ సంతకపుదారునిచేత సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి.

1. టెండర్లు తేది 25-1-63 మ॥3 గంటలవరకు కోరబడుచున్నవి.
2. టెండర్లు తేది 25-1-63 సా॥4 గంటలకు తెరువబడును.
3. పరిమాణముల షెడ్యూల్సు మరియు స్పెసిఫికేషన్లతోగూడిన టెండరు ఫారములకు రు. 2-04 లను (సేల్సుటాక్సుతో సహా) చెల్లించి గుత్తి పంచాయితీసమితి మానేజరు వద్దనుండి అన్ని పనిచేయు దినములలోను పొందవచ్చును. ఈ సొమ్ము తిరిగి యివ్వబడదు.
4. ఎర్నెస్టు సొమ్ము రు. 175 (నూట డెభ్భై అయిదు రూపాయలు మాత్రము) అను గుత్తి సబ్‌రెజిస్టరీలో చెల్లించవలెను. లేక గుత్తి పంచాయితీ సమితిలో నగదుగా చెల్లించి, చలానాను లేక మినిలేనియన్ డిపాజిటు రసీదును టెండరు తోపాటు జతపరచవలెను. పై షరతులులేని టెండర్లను నిరాకరించబడును.
5. జయముపొందిన టెండరుదారు అదనపు సెక్యూరిటీ డిపాజిట్టు క్రింద రు. 175 (నూట డెభ్భై అయిదు రూపాయలు మాత్రం) చెల్లించవలెను.
6. ఎం. డి. ఎస్. ఎస్. మరియు స్పెసిఫికేషన్లప్రకారము పనిని జరుపవలెను.
7. ఛార్జీచరు నిరవధరచేయుటకు తేఖరుతేది 15-2-63 లేక అంతకుముందు.
8. దిగువ సంతకపుదారునికి పూర్తి లేక కొంత టెండరుమరిగాని ఏ కారణములు తెలుపకయే అంగీకరించుటకు లేక నిరాకరించు అధికారము పొందియున్నారు.
9. కంట్రాక్టు నంబరు కె-2.

సం॥ ఎం. అనంతనారాయణశాస్త్రి,
క్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు.

రక్షణనిధి సేకరణకు వైజ్ఞానిక కార్యక్రమాలు

ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ వారిచే రు. 25 వేలు కేటాయింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 12: ఆంధ్రప్రదేశ్ సంగీతనాటక అకాడమీ శ్రీ ఆర్. బి. రామకృష్ణంరాజు అధ్యక్షతను సమావేశమై జాతీయ రక్షణనిధికోసము వైజ్ఞానిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడానికి రు 25 వేలు కేటాయించారు.

విశాల హైదరాబాద్‌లో కార్యక్రమాలను ఏర్పాటు చేయుటకుగాను కార్యక్రమాల ఉపసంఘానికి రు 5 వేలు ఇవ్వాలని నిశ్చయించారు. మిగిలిన రు 20 వేలను రాష్ట్రంలో కార్యక్రమాల నిర్వహణకు జిల్లా స్థాయిలో ఏర్పడే స్థానిసంఘములత్రా వినియోగిస్తారు.

'నాట్యకళ' జూన్-అగస్టు సంచికకు రు 275 లు, వచ్చే ఫిబ్రవరిలో సోటీలు నిర్వహించుటకు ఆంధ్ర నాటక కళాపరిషత్‌కు రు 5000 లు మంజూరు చేశారు.

కళానిలయం (హైదరాబాదు) ప్రభాత్ థియేటర్సు (ఏబీరు) శ్రీ నటరాజపాలు నాట్యమం గీతకళామందిర్ (విశాఖపట్నం) లను అకాడమికి అనుబంధం చేశారు.

శ్రీ త్యాగబ్రహ్మ సంగీత సమాజమునకు రు 300 లు మంజూరు చేశారు.

సైనిక సిబ్బందికి పంపే బంగీలు ఉచితగా రవాణా

రక్షణ సిబ్బంది నిమిత్తము కేంద్ర పౌర సమితి అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధీ పౌర పంపేబంగీలను (కుళ్లిపోయేవి మినహా) ఉచితముగా రవాణా చేయవలసిందిగా రైల్వే బోర్డు భారత రైల్వేల జనరల్ మేనేజర్లకు వుత్తర్వు పంపినట్లు కేంద్ర పౌర సమితివారు తెలుపుతున్నారు. ఈ సౌకర్యము బట్వాడ గాకుండా ఇదివరలో పంపిన పార్సెళ్లకు గూడా వర్తిస్తుంది.

దేశభక్తి ప్రబోధ రచనల ప్రసారం

కేంద్రమంత్రి డా॥ గోపాల రెడ్డి వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 11: కేంద్ర సమాచారశాఖ మంత్రి డాక్టర్ బెజవాడ గోపాల రెడ్డి ఇవ్వాళ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ దేశభక్తి ప్రపూరితమైన నాటకాలు కవిత్వము, పాటలు, ఆకాశవాణిద్వారా ప్రసారముచేయ యత్నాలు జరుగుతున్నా యన్నారు. దేశములో ఏర్పడిన అత్యవసర పరిస్థితికి అనుగుణముగా పత్రికలు ప్రభుత్వముతో చక్కగా సహకరిస్తున్నవ న్నారు.

ప్రభుత్వము ప్రజలను ఉత్తేజపరచి దేశభక్తి పురిగొల్పే వార్తాచిత్రాలు గూడా తీయతలపెట్టిం దన్నారు.

పత్రికా సలహా సంఘంలో పత్రికా రచయితలు తగిన సహకారము చూపలేదని వారి సహకారము గూడా లభించగలదని భావిస్తున్నామని చెప్పారు.

డాక్టరు గోపాలరెడ్డి ఇవాళ హైదరాబాద్ వచ్చారు.

ఆదిలాబాద్ జిల్లా

జనవరి 9 వ తేదీవరకు ఆదిలాబాదు జిల్లాలో రక్షణనిధికిగాను రు 3 లక్షం 40 వేలు 425 గ్రాముల బంగారము వసూలయింది.

ఆదిలాబాదు కళాశాల విద్యార్థులు సిబ్బంది కలిసి రు 2 వేలు రక్షణ నిధికి విరాళం ఇచ్చారు.

హిందూ రాజ్యవ్యవస్థపై పాశ్చాత్యుల వ్యాఖ్యానాలు

అంతగా సరియైనవి కావు: విద్యార్థులకు పణిక్కర్ హెచ్చరిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 12:

హిందూ రాజకీయభావా

భారతదేశంలో శాంతి ప్రపంచానికే అవసరం

ఆర్థికాభివృద్ధి కుంటుపడరాదని శ్రీలంక మంత్రి హెచ్చరిక : ఢిల్లీ తటస్థవిధానం ప్రశంస

న్యూఢిల్లీ, జనవరి 12 :

ఆగ్నేయ ఆసియా రాజ్యాల ఆర్థికాభివృద్ధికి శాంతి అత్యావశ్యకమని సింహళమంత్రి శ్రీ ఫెలిక్స్ అర్-డియాస్ బండారనాయకే నేడిక్కడ నొక్కి వక్కాణించారు.

చైనా-భారత్ సరిహద్దు వివాదంపై ఆరు తటస్థ రాజ్యాలు చేసిన ప్రతిపాదనపై భారత నాయకులతో చర్చించడం నిమిత్తం వచ్చిన శ్రీ డియాస్. బండార నాయకే ప్రపంచ వ్యవహారాల భారత సమితి అధ్యర్యాన జరిగిన సమావేశంలో ప్రసంగిస్తూ చైనా-భారత్ సరిహద్దు వివాద పరిష్కారానికి ఇక్కడ సింహళ ప్రతినిధివర్గం నిర్వహిస్తున్న కృషి ఏమాత్రం సఫలమైనా భారత్‌లోనే కాక, ఆసియాలోనే కాక, మొత్తం ప్రపంచంలో శాంతికి చాలా సేవచేసినట్లవుతుందని అన్నారు.

ఆర్థిక రంగంలో ఆగ్నేయ ఆసియా రాజ్యాల సహకారం వృద్ధికి ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీ డియాస్. బండారనాయకే తన ప్రసంగంలో ఇంకా యిలా అన్నారు :

"భారత్‌వలె శ్రీ లంక కూడా తటస్థ విధానంలో దృఢవిశ్వాసం కలిగివుంది. మా ఆర్థికాభివృద్ధికి సోవియెట్ రష్యానుంచి, అమెరికానుంచి కూడా సహాయం అవసరమై వున్నది.

"ఏరాజ్యవర్గం చైపు మొగ్గక పోవడం, ఏ రాజ్యవర్గం వొత్తిడికి తలవొగ్గే స్థితి తెచ్చిపెట్టుకోక పోవడం, ప్రజల సౌభాగ్యానికి దారితీసే ఆర్థిక వ్యవస్థను నిర్మించడానికి సతకం చేయడం మాకు ఆవశ్యకమై వున్నవి.

"శ్రీ లంక ప్రధాన సమస్యలలో ఒకటి చమురువిశ్రమ స్వాధీనం. విదేశీద్రవ్యం పొదుపు చేసుకోవేందుకు ఈ చర్య అవసరమైనది. ప్రభుత్వం తీసుకొన్న చర్యల మూలంగా నూడు విదేశ చమురుసంస్థల వ్యాపారంలో నూటికి 30 వంతులు ప్రభుత్వాధీనంలోకి వస్తుంది.

"శ్రీ లంక ఆర్థికవ్యవస్థను మేము ఆశించిన విధంగా పటిష్టం చెయ్యడానికి విదేశాల పెట్టుబడులు మాకు అవసరమే. అవి లభించడం హర్షదాయకం.

భారత్, సింహళాల వాణిజ్యం వృద్ధి చెందాలి. దీర్ఘకాలిక ప్రాతిపదికపై, పది పదిహేను సంవత్సరాలకు వాణిజ్యపు ఒడంబడిక చేసుకొనడం మంచిది.

సభాధ్యక్షత వహించిన డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు ప్రసంగిస్తూ ఆసియా రాజ్యాల మధ్య వాణిజ్య సంబంధాలు వృద్ధిపరచేందుకు "కొలంబో పథక" మొకటి రూపొందించే నిమిత్తం ఆసియా రాజ్యాల సమావేశం ఏర్పాటు చేయడానికి శ్రీ లంక కృషి చెయ్యడగునన్నారు.

చైనా వెలి

భారత్ విధాన విజయం: చాగ్లా ప్రశంస

న్యూఢిల్లీ, జనవరి 12: భారత్ తటస్థ విధానం కాలపరీక్షకు నిలచిందని, దీనినే ఇక ముందుకూడా అనుసరించాలని బ్రిటన్‌లోని భారత హైకమిషనర్ శ్రీ యమ్. సి. చాగ్లా నేడిక్కడ పేర్కొన్నారు.

పౌరసంఘం ఏర్పాటుచేసిన సభలో శ్రీ చాగ్లా ప్రసంగిస్తూ చైనా దురాక్రమణవల్ల భారతవిధానానికి వచ్చిన చెరుపు ఏమీలేదన్నారు. పాశ్చాత్య రాజ్యాలనుంచి సహాయం పొందడానికిది అడ్డురాలేదని, కాగా సోవియెట్ రష్యాను అది తటస్థంగా వుంచగలిగిందని చెప్పారు.

భారత్, సైనికరక్షణ వ్యవస్థలోనే చేరి వున్నట్లయితే సోవియెట్‌రష్యా చైనాను తప్పక బలపరచవలసిన స్థితి ఏర్పడివుండేదన్నారు.

"భారత్ తటస్థ విధానం రెండు కమ్యూనిస్టు రాజ్యాలు (చైనా రష్యాలు) సన్నిహితం కాకుండా నివారించింది. పైగా వాటి మధ్య విభేదాలు నానాటికి పెరుగుతున్నవి. పాశ్చాత్య రాజ్యాలు, రష్యా మరింత దగ్గరకువచ్చి చైనాను వెలింతవేసే రోజువచ్చినా ఆశ్చర్య పడనవసరం లేదు" అని ఆయన అన్నారు.

చైనా దురాక్రమణ నిరోధానికై భారత్‌కు బ్రిటన్, అమెరికాలు చేసే సహాయానికి, పాకిస్తాన్‌తో రాజకీయ సమాధానానికి సంబంధం లేదన్నారు.

అణ్వస్త్ర పరీక్షా నిషేధం

రష్యా అమెరికా ప్రతినిధుల చర్చ

వాషింగ్టన్, జనవరి 13: అణ్వాయుధ పరీక్షానిషేధంపైన, నిరాయుధీకరణ సమస్యపైన సంప్రతింపులు జరిపేనిమిత్తం అమెరికా, సోవియెట్ ప్రతినిధులు న్యూయార్క్‌లో సోమవారంనాడు (జనవరి 14 వ తేదీ) సమావేశం కానున్నట్లు విదేశాంగ శాఖ నిన్న ప్రకటించింది.

వచ్చేవారంలో జెనీవాలో 18 రాజ్యాల మహాసభ తిరిగి కృషి కొనసాగించడానికి వాషింగ్టన్ చర్చలు దారి ఏర్పరచగలవనే ఆశాభావాన్ని విదేశాంగశాఖ వ్యక్తపరిచింది.

కృశ్చేవ్‌కు కెనెడీ చెయ్యగల విజ్ఞప్తి

వాషింగ్టన్, జనవరి 13: సోమవారంనాడు అమెరికా కాంగ్రెస్‌లో అధ్యక్షుడు కెనెడీ చెయ్యగల ప్రసంగంలో అణ్వస్త్ర పరీక్షా నిషేధంపై ఒప్పందానికి రావలసిందని సోవియెట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్‌కు విజ్ఞప్తి వుండగలదని తెలుస్తున్నది.

12 నెలలకంటె ఇప్పుడు శాంతి అవకాశాలు రవ్వంత హెచ్చుగా వున్నవనే అభిప్రాయాన్ని శ్రీ కెనెడీ వ్యక్తపరచగలరని అనుకొంటున్నారు.

మాస్కోకు భారత యువకుల పాదయాత్ర

మాస్కో, జనవరి 12: అణ్వస్త్రపరీక్షలను ఆపుచేయవలసిందిగా సోవియట్ ప్రభుత్వమునుకోరుటకు 2700 మైళ్ళు నడచిన ఇద్దరు భారతీయయువకులు మాస్కోవెళ్లేందుకు రష్యన్ భూభాగములో ప్రవేశించారు.

ఈ ఇద్దరు భారతీయులు తాము దర్శించే దేశాలకు ఇదేవిధమైన విజ్ఞప్తి చేయనున్నారు. రష్యన్ సరిహద్దులో వీరిని ఆర్మీనియన్ శాంతి సంఘం సభ్యులు కలుసుకున్నారు.

సిక్కిం పైదాడికి చైనా దురాలోచన?

లేనిపోని ఆరోపణలతో భారతప్రభుత్వానికి పెకింగ్ ఆక్షేపణ పత్రం

హాంగ్‌కాంగ్, జనవరి 12: సిక్కిం సరిహద్దులమీదుగా త్రోసుకువస్తూ చైనా భూభాగాన్ని, వాయువరిధిని, భారతసైన్యాలు అతిక్రమిస్తున్నవని చైనా తన నిరసనను భారతదేశానికి తెలియజేసింది. సరిహద్దులోని 'వాధూ-లా' కనుమవద్ద కందకాలు త్రవ్వి, కంచెవేసి, గత కొద్దినెలలుగా భారతసైన్యం అతిక్రమణలు సాగిస్తోందని ఈ పత్రంలో ఆరోపించింది. భారతవిమానాలు తరుచు చైనా గగనమార్గంలో విహరిస్తూ రెచ్చగొడుతున్నవని నిందించింది. సిక్కిం భూభాగాన్ని ఇట్టి చర్యలకు వినియోగించడం చైనా-సిక్కిం సరిహద్దు ప్రశాంతతను భగ్నం చేయడమేనని వివరించింది. ఆ సరిహద్దున చైనా సేనలు కేంద్రీకరించబడుతున్నవన్న వార్తలు నిరాధారమని తెలిపింది.

నాగార్జున సాగర్

కేంద్రం తోడ్పాటు: ఉప మంత్రి డా॥ సింగ్ హామీ

విజయవాడ, జనవరి 12 : "వ్యవసాయోత్పత్తి అభివృద్ధి అపుటకు నిర్ణీత కార్యక్రమం ప్రకారం నాగార్జునసాగర్ ప్రాజక్టు నిర్మాణము పూర్తికావాలి" అని కేంద్ర వ్యవసాయమంత్రి డా. రానుభాగ్‌సింగ్ నేడు ఇక్కడ పత్రికా ప్రతినిధులతో చెప్పారు.

డా. సింగ్ నాగార్జునసాగర్ ప్రాజెక్టును చూచి వచ్చి అదనపు ఉద్యోగ అవకాశమేగాక ఈ ప్రాజెక్టు శీఘ్రంగాపూర్తిఅయితే రాష్ట్రంలో విద్యుత్ అవసరముకూడా చాలావరకు తీరుతుందని అన్నారు.

కృష్ణానదీజలాల్లో వాటా కావాలని వివిధ రాష్ట్రాల కోర్కెలు గూర్చి ప్రస్తావించి విభిన్న కోర్కెలను సమన్వయంచేసి సవీగా ప్రాజెక్టు నిర్మాణము పూర్తిఅయ్యేందుకు కృషిచేస్తామని కేంద్రమంత్రి చెప్పారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు దేశములో అతి ప్రధానమైన ప్రాజెక్టులలో ఒకటని దీనిక్రింద 35 లక్షల యకరాలు సాగు అవుతుందన్నారు.

రక్షణ అవసరాలదృష్ట్యా బియ్యం, గోధుమలేగాక కూరలు, తదితర ఆహారధాన్యాలు వెంటనే ఫలితము ఇచ్చేవానిని ప్రోత్సహించాలని ప్రభుత్వము నిశ్చయించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వములు ఇల్లాంటి పథకములు సూచిస్తే సానుభూతితో పరిశీలించబడుతాయన్నారు..

ఈశాన్య ఏజన్సీ, లడక్‌లకు ఆనుకొనివున్న రాష్ట్రాలలో ఆహారపదార్థాలను నిల్వ వుంచుటకు 16 నిర్జలీకరణ, పళ్ళు నిల్వచేసే కేంద్రాల ఏర్పాటు మంజూరు చేసినట్లు తెలియజేశారు. ఇతర రాష్ట్రాలలో కూడా ఇల్లాంటి పథకాలను మంజూరుచేసేసహాయం ఇవ్వబడుతుందని డాక్టర్ సింగ్ చెప్పారు.

దేశములో వజనసంపద అభివృద్ధి గూర్చి మాటాడుతూ ఎనంద్‌లోని పాలపథకము, విజయవాడలోని పాలపిండి ఎథకములుగాక కలకత్తాదగ్గర క్షీరంకొకపెద్ద పాల పథకము నకేంద్రప్రభుత్వములమలుచేయనున్నట్లుకేంద్ర మంత్రి అన్నారు. ఇదిగాక ప్రభుత్వము ఆరువెన్న కేంద్రాలను, 65 పట్టణపాడికేంద్రాలను వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేస్తారన్నారు. ఇందువలన పాలకు గిరాకీ ఎక్కువ అవుతుందని, తద్వారా వజనసంపద వృద్ధి కాగలదని చెప్పారు.

కోళ్ళు, చేపలు, పందుల పరిశ్రమల అభివృద్ధిగూర్చి రాష్ట్రవ్యవసాయమంత్రి శ్రీ బంగారెడ్డితో చర్చించామన్నారు.

చైనా దౌత్యసంస్థల నిధుల స్వాధీనం

ఢిల్లీకి పెకింగ్ అధిక్షేపణ

పెకింగ్, జనవరి 11 : చైనా రాయబారి కార్యాలయం నిధులను భారతదేశం బలవంతంగా స్వాధీనం చేసుకుందని ఆరోపిస్తూ చైనా విదేశాంగశాఖ నేడు ఇక్కడ భారత రాయబారి కార్యాలయానికి ఒక నిరసనపత్రం అందజేసిందని సినచైనా వార్తాసంస్థ ప్రకటించింది.

కలకత్తా, బొంబాయి నగరాలలోని బ్యాంక్ ఆఫ్ చైనా శాఖలను గత నవంబరు 2 వ తేదీన భారతదేశం స్వాధీనం చేసుకున్నప్పుడు "దౌత్య వర్గాలవారి ఖర్చులకోసం, భారత, నేపాల్ దేశాలలోని చైనా రాయబారికార్యాలయాలు, కలకత్తా, బొంబాయి నగరాలలో ఇదివరలో ఉన్న కాన్‌సలేట్సు-జనరల్ కార్యాలయాలు ఆ బ్యాంకులో వేసుకున్న నిధులనుకూడా స్వాధీనంచేసుకున్నదని ఈ నిరసన పత్రం పేర్కొన్నది.

"ఈ నిధులను తిరిగి అప్పగించవలసిందని చైనా రాయబారి కార్యాలయం కోరగా, కోర్టు వ్యవహారాలలో తాము జోక్యం కల్పించుకోజాలమని భారతప్రభుత్వం వాదించింది. అంతేకాక ఆ నిధులు పొందాలంటే, చట్టాన్నిఅనుసరించి చైనారాయబారి కార్యాలయం దరఖాస్తుచేసుకోవాలని కూడా బేసబబుగా తెల్పింది. భారతదేశం చట్టాలను చైనారాయబారి కార్యాలయానికి, కాన్‌సలేట్స్-జనరల్‌కు వర్తింపచెయ్యటం కోసం అక్రమంగా జరిగిన ప్రయత్నమిది," అని కూడా ఇందులో ఉన్నది.

భారతదేశంలోని చైనా రాయబారకార్యాలయం ఎన్నిరదవలు విజ్ఞప్తిచేసినా, భారతదేశం డిసెంబరు 22 వ తేదీనరకూ ఆ నిధులను అప్పగించలేదని నిరసనపత్రం తెల్పింది.

18 మంది టిబెటన్ గూఢచారుల అరెస్టు

డార్జిలింగ్ అధికారుల వెల్లడి

డార్జిలింగ్, జనవరి 11: గత కొన్ని రోజులలో మొత్తం 18 మంది టిబెటన్లను-వీరిలో ఎక్కువమంది కాందీశీకులే - 1962 విదేశీయుల ఉత్తర్వు క్రింద డార్జిలింగ్, కాలింపాంగ్ పట్టణాలలో నిర్బంధించటం జరిగిందని ఈనేత అధికారవర్గాల ద్వారా తెలిసింది.

వీరిలో కొందరు ఈ మధ్యనే టిబెట్‌నుంచి భారతదేశానికి వచ్చారనీ గూఢచారిపనులు సాగిస్తున్నారన్న ఆరోపణ మీద వీరిని అరెస్టుచేయటం జరిగిందనీ అధికారులువివరించారు.అరెస్టు అయినవారిలో ఒక స్త్రీకూడా ఉన్నది.

సిక్కిం పోలీసులు ఇటీవల అప్పగించినమరో నలుగురు టిబెటన్ కాందీశీకులనుకూడా నిర్బంధించటం జరిగింది.

కటంగా బ్యాంకులో కాంగోలీ ఫ్రాంకులు మాయం!

వాషింగ్టన్, జనవరి 12: కటంగా నేషనల్ బ్యాంకులోవున్న సుమారు కోటి డాలర్ల విలువగల కాంగోలీస్ ఫ్రాంకులు ఎలా అదృశ్యమయినది ఎలిజబెత్‌విల్లేలోని సమితి అధికారులు ఇప్పుడు దర్యాప్తు ప్రారంభించారు. డిసెంబరులో కాంగోలీ ప్రభుత్వ ద్రవ్యమండలి తరఫున సమితి ప్రతినిధులు ఆ బ్యాంకును స్వాధీనపరచుకున్నప్పుడు ఖజానా ఖాళీగా కనుపించిందట. కటంగా ఫ్రాంకులను సోంజే ఉత్తర్వులపై విడుదల చేస్తున్నపుడు లక్షలాది కాంగోలీ ఫ్రాంకులు బ్యాంకులో వుంచబడినవని.

న్యూఢిల్లీ, జనవరి 13 : ఆరబ్ రిపబ్లిక్ ప్రధాని శ్రీ అలీసబ్రీ, ఈ దివయం మహాత్మా గాంధి సమాధిపై పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి సమర్పించారు.

దేశరక్షణదృష్ట్యా అస్సాం అభివృద్ధిపథకాలకు ప్రాధాన్యం

కేంద్రమంత్రి కృష్ణమాచారి హామీ : రాష్ట్రంలో బ్రాడ్‌గేజ్ రైలుమార్గం ఏర్పడనున్నట్లు వెలడి

గౌహతి, జనవరి 13 : రవాణా చిక్కులు తొలగించడానికిగాను, అస్సాంలో ఎక్కడో ఒక చోట బ్రాడ్‌గేజి రైలుమార్గం ఏర్పాటవుతుందని, దేశ ఆర్థిక, రక్షణ కార్యక్రమాల సమన్వయశాఖ మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి వెల్లడించారు. ఈ రైలుమార్గానికి సంబంధించిన వివరాలేమీ ఆయన చెప్పలేదు.

రాష్ట్రంలో రెండురోజులపాటు పర్యటించి ఢిల్లీకి తిరిగి వెళ్లబోయేముందు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ఒక్క అస్సామేగాదు, ఉత్తరాది ప్రాంతాలు చాలావాటిల్లో రవాణా రాకపోకలు ఇబ్బందుల్నవని, ఈ ఇబ్బందులను తీర్చేవనికి ప్రాధాన్యం ఇవ్వబడుతుందని ఆయన తెలియజేశారు.

"అస్సాంలో రాకపోకలు చాలా చిక్కులతో కూడుకున్నవి. ప్రతిదీ తూర్పుపాకిస్తాన్‌గుండా చేరాలి. బ్రహ్మపుత్ర నదికూడా ఎప్పుడెలా వుంటుందో నమ్మడానికి వీలులేదు. గనుక ఈ రవాణాసమస్య ఎంతవరకు లొంగుతుందో చూడాలి. కష్టంగా ఉన్నవాటిని పరిష్కరించాలి."

"రాష్ట్రంలో వివిధ అభివృద్ధి పథకాల ప్రాముఖ్యాన్ని గురించి, రాష్ట్రప్రభుత్వం ఒక నిజాయితీక అందజేసింది. నేను ఢిల్లీవెళ్లిన తరువాత ఇక్కడ రాష్ట్రప్రభుత్వ ప్రతినిధులతో జరిపిన సమాలోచనను, నా సహచర మంత్రులకు వివరిస్తాను."

"దేశరక్షణ వ్యూహాలదృష్ట్యా అభివృద్ధి కృషిని పరిశీలించి, సరిహద్దు రాష్ట్రాన్ని బలపరచేందుకై ప్రస్తుత అవాంతరపరిస్థితిలో కొన్ని పథకాలకు ప్రాధాన్యం నిర్ణయించవలసి ఉంటుంది" అని కృష్ణమాచారి వివరించారు.

ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, అస్సాంలో ఏటా వచ్చిపడుతున్న వరదలను నివారించడానికి విదేశీ సాంకేతికుల సహాయం పొందవలసి ఉంటుందని ఆయన అన్నారు.

మొజాంబిక్ భారతీయులు

చేరవేతకు భారత ప్రభుత్వం ఏర్పాట్లు

మొంబాసా, జనవరి 12 : పోర్చుగీసు తూర్పుఆఫ్రికా రేవుల్లో ఆగుతూ మొజాంబిక్ నుండి వెళ్ళగొట్టబడిన భారతీయులను తీసుకుని రావటానికి ఒక ప్రయాణీకుల నౌకను మాట్లాడుకోవాలని భారత ప్రభుత్వం ఆలోచిస్తున్నదని నేడిచ్చట భారత వ్యాపార కమిషనర్, శ్రీ మహీందర్‌సింగ్ వెల్లడిచేశారు.

భారతీయులతో సరాసరి పోర్చుగీసు తూర్పు ఆఫ్రికానుండి బొంబాయికి ప్రయాణంచేసే బి. ఐ. నౌకను భారత ప్రభుత్వం మాట్లాడుకోవచ్చునని అందులో సుమారు 1000 మందికి స్థలం ఉంటుందని వారు తెల్పారు. మొజాంబిక్‌లో భారతప్రభుత్వ ప్రతినిధులు లేనందున అక్కడ ఇంకా ఎంతమంది భారతీయులున్నారో ఖచ్చితంగా తెలుసుకోవటం కష్టంగా ఉన్నదని వారు చెప్పారు.

700 మంది భారతీయులతో కరంజా నౌక లారెన్కో మార్క్వెస్ నుండి మొంబాసాకు వస్తున్నదని వారు తెల్పారు.

సమసూచి నిర్మూలన కార్యక్రమం

రాష్ట్రాలకు కేంద్రం సహాయం : ఆరోగ్యశాఖ ప్రతినిధి వివరణ

న్యూఢిల్లీ, జనవరి 11 : మసూచి నిరోధానికి మూక ఉమ్మడిగా టీకాలు చేయటానికి గట్టిచర్యలు తీసుకొనవలసినదిగా రాష్ట్రప్రభుత్వాలను కోరినట్లు ఆరోగ్యశాఖప్రతినిధి ఒకరు నేడు తెలియజేశారు.

ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్, మధ్యప్రదేశ్‌లో ప్రబలంగాఉన్న మసూచినిగురించి ప్రస్తావించగా ఆయన పైవిధంగా చెప్పారు.

ఆరబెట్టి గడ్డకట్టించిన టీకాలమందును సప్లయిచేయటంద్వారాను, జాతీయ మసూచి నిర్మూలన కార్యక్రమంలో నూడువంతుల అనావృత వ్యయాన్ని భరించటంద్వారా మ కేంద్రం రాష్ట్రాలకు సహాయంచేస్తున్నదని గూడా ఆయన తెలిపారు.

ఈ ఉద్యమం అన్నిరాష్ట్రాల్లోను ప్రారంభమైనప్పటికీ కొన్నిటిలో ఇది మందంగా సాగుతున్నదని ఆయన నెప్పారు.

ఒంగోలులోను చట్టుపట్లు కిలరా

'శాలైన్ సీసాల' కొరత

ఒంగోలు, జనవరి 12 : ఒంగోలులోను, చుటుపట్లు గ్రామాలలోను కలరా ఎక్కువ మందికి సోకుతున్నదని, జాతవరంలో 5 మందికి, ఒంగోలులో ఒకరికి కలరా సోకినదని శాసనసభ్యుడు శ్రీ బి. వి. ఎల్. నారాయణ పత్రికా విలేఖరులకు చెప్పారు. స్థానిక మార్కెటులో 'శాలైన్ సీసాలు' అభ్యసువడం లేదని, స్థానిక ఆస్పత్రిలో తయారుచేసే 'శీలైన్' చాలటంలేదని, గనుక కలరా వ్యాధి సోకినవారి ప్రాణాలు రక్షించేందుకు ఆరోగ్యశాఖాధికారులు శాలైన్ సీసాలను సంపేందుకు వెంటనే చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నమని శ్రీ నారాయణ తమ ప్రకటనలో పేర్కొన్నారు.

అనంతపురం రైల్వే ఓవర్ బ్రిడ్జి

హైవేస్ శాఖకు 4½ లక్షల మంజూరుకు ముఖ్యమంత్రి సమ్మతి

అనంతపురం, జనవరి 12 : ఇక్కడ పట్టణ మధ్యలోవున్న రైల్వే లెవెల్ క్రాసింగ్ వద్ద ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి హైవేస్ డిపార్టుమెంటుకు రు. 4½ లక్షలు మంజూరు చేయుటకు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి సమ్మతించారు.

ఈ విషయాన్ని, యిటీవల యిక్కడజరిగిన బహిరంగసభలో ముఖ్యమంత్రి, పబ్లిక్‌వర్క్స్ శాఖ మంత్రిగార్ల సమక్షములోనే పార్లమెంటు సభ్యుడు శ్రీ ఉస్మాన్ అలీఖాన్ ప్రకటించగా పట్టణవాసులు సంతోషించారు.

లెవెల్ క్రాసింగ్‌వద్ద ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి రైల్వేవారు మంజూరు చేసివున్నారు. అడ్డరోడ్లు వేయుటకయ్యే ఖర్చును హైవేస్ వారు; పురపాలక సంఘంవారు కలిసి భరించవలసివున్నది. పురపాలక సంఘం భరించవలసిన మొత్తం రు 1½ లక్ష, హైవేస్‌శాఖ భరించవలసిన రు 4½లక్షలు ప్రభుత్వం మంజూరు చేసి వుండినది. కాని అవాంతర పరిస్థితి ఏర్పడిన దృష్ట్యా మంజూరుచేసిన యీ మొత్తాలను ప్రభుత్వం నిలిపివేసినది. ఇటీవల ముఖ్యమంత్రి యిక్కడికి వచ్చిన సందర్భంగా ఓవర్ బ్రిడ్జి నిర్మాణ అవసరమును పట్టణ ప్రతినిధులు ముఖ్యమంత్రికి వివరించగా పైన పేర్కొన్న డబ్బును మంజూరు చేసేందుకు ముఖ్యమంత్రి సమ్మతించారు.

బర్క్లీ

10 సిగరెట్లు 30 నం పై.

కమ్మని రుచి ధారాళమైన పొగ

ప్రతి బర్క్లీ సిగరెట్లు పెట్టెమీదవున్న నక్షత్రం మార్కు. ఇది ప్రఖ్యాతమైన తజ్జ. టి. ఎ హెచ్. ఒ. విల్స్ సంస్థ కలిగివున్నవనడానికి గ్యారంటీ.

ఫ్యాక్టరీ దీపాలంకరణలో దీపానికున్నంత ప్రాముఖ్యతా ఫిట్టింగుకూ వుంది



ఫిలిప్స్ ఫిట్టింగులతో ఫిలిప్స్ ఫ్లూరెసెంట్ దీపాలను పరికరాలను అమర్చుకొన్న

- ఎక్కువ కాంతివిచ్చును
- వీటి వాడుకకు తక్కువ ఖర్చవును
- చెడిపోతూండడం, కొనుక్కుంటూ వుండడం వుండదు
- ఆటంకం లేకుండా వెలుగును గనుక, ప్రమాదాలు తగ్గి, ఉత్పత్తి హెచ్చును

ఫిలిప్స్ ఫ్లూరెసెంట్ దీపాలను, ఫిట్టింగులను, పరికరాలను మీ ఫ్యాక్టరీలో అమర్చుకోండి - ఉత్పాదక శక్తిని హెచ్చు చేసుకోండి.

ఫిలిప్స్ ఫిట్టింగులను ఫిలిప్స్ హాలోస్టార్ బలాస్ట్ సమకూర్చుతుంది

ఫిలిప్స్

ఫిట్టింగులను, దీపాలను, పరికరాలనే కొనండి— డబ్బు మిగుల్చుకోండి!

NATIONAL DEFENCE GIVE TO LIVE

PHILIPS

ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్



ఇంట్లో అలంకరణ పనులకు దివ్యమైనది

సిల్విక్రీట్

ఎసిసి తెల్లని సిమెంటు

సిల్విక్రీట్ ఎసిసి తెల్లని సిమెంటును సరిక్రొత్త డిజైనులకు, పై పూతగా వాడుటకు, నేలలు మరియు గోడల అలంకరణకు, జాలీ పనులకు, ఉద్యోగపనముల ఫర్నిచర్ మొదలైనవాటికి దివ్యముగా ఉపయోగించవచ్చును.

సిల్విక్రీట్ మామూలు బూడిద వర్ణపు పోర్ట్‌లేండ్ సిమెంటుయొక్క వివరములకు సరిపోతుంది. స్టోనెమ్ మరియు కలర్‌క్రీట్ తయారులో మూల పదార్థముగా సిల్విక్రీట్ ఎన్నుకోబడింది.

స్టాకునుండి యీ క్రింది వారిపద్ద లభిస్తుంది.

ది సిమెంట్ మార్కెటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్

బొంబాయి-ఢిల్లీ-కలకత్తా-మద్రాసు-పాట్నా-కాన్పూర్-ఇండోర్-అహ్మదాబాదు-సికిందరాబాదు-కోయంబత్తూరు-బెంగళూరు.

సిల్విక్రీట్‌ను ఎన్నో విధములుగా ఎలా వాడవచ్చునో తెలుసుకొనుటకు ఉచిత పారిభాషిక సంపుటి

కాంక్రీట్ ఆసోసియేషన్ ఆఫ్ ఇండియావారిని సంప్రదించండి.

బొంబాయి — ఢిల్లీ — కలకత్తా — మద్రాసు.

ది ఆసోసియేటెడ్ సిమెంట్ కంపెనీస్ లిమిటెడ్ • ది సిమెంట్ మార్కెటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్

జాతీయ రక్షణ బాండులను కొనండి

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor Sambhu Prasad. Phone: Madras 22244 & 21747 Hyderabad: 5703